ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఫిబ్రవరి 14, 2026 | సంపుటి - 22 | సంచిక 141 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam





## ఆకాశమంత ప్రేమ

ప్రేమ అచంచలమైనది..
ప్రేమ.. అంతం కానిది
ప్రేమ.. అణువణువునా నింపుకునేది..
మనసు నిండా ఉండిపోయేది..
కోన ఊపిరి వరకూ మనసులో నిలిచేది.. ప్రేమ..
నేడు వాలెంటైన్స్ డే!

### హంగ్ మున్సిపాలిటీల్లో

# హార్స్ ట్రేడింగ్

## అప్పుడే బేరసారాలు మొదలు

7

**హైదరాబాద్,ఫిబ్రవరి13(నినాదం):** తెలంగాణ వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్‌లు,116 మున్సిపా లిటీ లకు బుధవారం ఎన్నికలు జరుగగా.. శుక్రవ రాంఓట్ల లెక్కింపు పక్రియ కొనసాగుతోంది. మొత్తం 136 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతోంది. మధ్యాహ్నం 3 గంటల వరకు వెల్లడి అయిన ఫలితాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ 90కి పైగా మున్సిపాలిటీల్లో, బీఆ రఎస్ 24 మున్సిపాలిటీల్లో విజయాలు సాధించాయి. అయితే పలు చోట్ల అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆరఎస్ పార్టీ మధ్య గట్టిపోటీ నడుస్తోంది. ఏ పార్టీ మ్యాజిక్ ఫిగర్ అందుకోక కొన్నిచోట్ల హంగ్ ఏర్పడింది.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా




- అత్యధిక స్థానాల్లో హస్తం పార్టీ పాగా
- 64 మున్సిపాలిటీల్లో ఆధిక్యం
- 15 మున్సిపాలిటీల్లో.. బీఆరఎస్
- హంగ్ 36, ఇతరులు 1
- 7 కార్పోరేషన్లలో 5 కాంగ్రెస్ గెలుపు
- నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యం
- కొత్తగూడెంలో సత్తా చాటిన సిపిఐ
- బోణీ కొట్టిన తెలంగాణ జాగృతి

7

**హైదరాబాద్,ఫిబ్రవరి 13(నినాదం):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. తెలంగాణ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు పక్రియ శుక్ర వారం సాయంత్రం ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుంది. మొత్తం 116 మున్ని పాలిటీల్లో ప్రధాన పోరు అధికార కాంగ్రె స్.. ప్రతిపక్ష బీఆరఎస్, బీజేపీల మధ్య నెలకొందని పలితాలను పరిశీలిస్తే అర్థ మవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా ల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజ యకేతనం ఎగురవేసింది. 83 మున్సిపా లిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆరఎస్ 15 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది.

### జగన్ ఐదేళ్ల పాలన

# ఓ విధ్వంసం

- అసెంబ్లీలో ఎందరో కన్నీళ్లు పెట్టుకున్నారు
- 20 నెలల కూటమి పాలనలో అభివృద్ధికి పెద్దపీట
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే కూటమి ఏర్పాటు
- రాజధాని రైతుల త్యాగం మరువలేనిది
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో చంద్రబాబు

**అమరావతి,ఫిబ్రవరి13(నినాదం):**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనా కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిం దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాం లోని ఐదేళ్లు జరిగింది మామూలు విధ్వంసం కాదని ఆరోపించారు. తనలాంటి వాళ్లు ఎంతో మంది నాడు కనీళ్లు పెట్టుకున్నారంటే వైసీపీ పాలన ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు.

7





## రష్యా నుంచి 288 ఎస్ 400 క్షిపణుల

# కొనుగోలు

- రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్
- మరింత పటిష్టం కానున్న భారత్ రక్షణ రంగం

7

**న్యూఢిల్లీ, నినాదం:** భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్`400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పం దానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణలు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్`400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి.

### మున్సిపల్ ఎన్నికల్లో

# బీజేపీ బలపడింది

- ఎక్కువ ఓట్లు.. సీట్లు సాధించుకోగలిగాం
- కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకున్నాం
- ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు



**హైదరాబాద్,ఫిబ్రవరి13(నినాదం)** 7

మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించా మని, పలుచోట్ల సీట్లు గెలిచా మని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచం దర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలి టీల్లో భాజపా నిలిచింది. కరీం నగర్, నిజామాబాద్ కార్పొరే షన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్,

# అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
- బీఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

6

*మున్సిపల్ ఎన్నికల్లో బీఆరఎస్ నాయకులు, కార్యకర్తలు వీరో చితంగా పోరాడాదారని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండో పాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు.*




**హైదరాబాద్,ఫిబ్రవరి13(నినాదం):** బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యే లతో రాజీనామా చేయించి ఉప ఎన్ని కలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫ ల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80`90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు.






## కాశ్మీర్‌తో కలిపి భారత్ మ్యాప్

- పాక్ గగ్గోలుతో తొలగించిన అమెరికా

7

**ఇస్లామాబాద్, నినాదం:** భారత్‌తో ట్రేడ్‌డీల్‌కు అంగీకారం కుదిరిన వేళ.. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ మ్యాప్ ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది. చివరకు అగ్రరాజ్య అధికారులకు నచ్చజెప్పి ఆ మ్యాప్‌ను తొలగింపజేశారు. కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ చట్టవి రుద్ధంగా ఆక్రమించింది. కశ్మీర్‌ను జీవనాడిగా చెప్తూ.. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. ఇలాంటి సమయంలో దాయాది పేర్కొంటున్నట్టుగా కాకుండా.. భారత్ మ్యాప్ ఉన్నది ఉన్నట్టుగా అమెరికా షేర్ చేసింది.

### కాంగ్రెస్ ప్రభుత్వంపై

# పెరుగుతున్న వ్యతిరేకత

7

- మున్సిపల్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- ఫలితాలపై హరీష్ రావు వ్యాఖ్య

**హైదరాబాద్,ఫిబ్రవరి13(నినాదం):** ముఖ్యమంత్రి, మంత్రులు సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా మున్సిపల్ ఎన్నికల్లో బీఆరఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోలేకపోయారని పార్టీ నేత హరీస్ రావు అన్నారు.



# నేడు ఎపి బడ్జెట్




**అమరావతి, నినాదం:** 2026`27 ఆర్థిక సంవత్స రానికి బడ్జెట్‌ను శనివారం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టనున్నారు. దీనికి ముందు ఆంధ్రప్రదేశ్ కేబినేట్ లాంఛనంగా బడ్జెట్‌ను ఆమోదిస్తుంది. రాష్ట్ర అసెంబ్లీలో ఉదయం 11:15కి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్ట నున్నారు.



## ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్ ప్రారంభం

## రోడ్డు ప్రమాద బాధితుల కోసం పిఎం రావత్ పథకం ప్రారంభం

**న్యూఢిల్లీ,(నినాదం):** ప్రధాన మంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభిం చారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు.

వివరాలు 7



సంపాదకీయం

# రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు!

తెలంగాణ పట్టణ పోరులో ఊహించినట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటుకుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగులేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయకత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆరఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆరఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు. అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ధి పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు. ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శుక్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల ప్రక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది. నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్ధిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆరఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే ప్రజలు కూడా అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అనుకోవాలి. నగర, పట్టణ ప్రాంతాల్లో పౌర సమస్యల్ని ప్రధానంగా చర్చకు తెచ్చి వారిని లోచించేలా కాంగ్రెస్ నేతలు పనిచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆరఎస్ పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది. ఈ పదేళ్లలో అప్పుల చేసిందే తప్ప అభివృద్ధి చేయలేదు. ఆస్తులు పెంచుకుందే తప్ప ప్రజలను ఆదుకోలేదు. లక్షల కోట్లు ఆస్తులు కూడబెట్టారని గ్రామస్థాయి వరకు ప్రజల్లో ఇంకా చర్చ సాగుతోంది. కాలికి చెప్పుల్లేని బిఆరఎస్ నేతలు బెంజ్ కారుల్లో తిరుగుతుంటే ప్రజలకు మండడం ఖాయం. అందుకే అసెంబ్లీ ఎన్నికలు మొదలు అన్ని ఎన్నికల్లోనూ వాతలు పెడుతూ వచ్చారు. పెద్దాయన ఇల్లు కదలలేని స్థితలో ఉన్నారు. అది కూడా పార్టీకి మైనస్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో బిజీ ఉన్నానంటూ టెలిఫోన్ టాపింగ' విచారణకు వ్యవధి కోరిన పార్టీ అధినేత కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టలేక పోయారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి నిరంతరం ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి సారించారు. అమెరికాలో ఉన్నా, దిశా నిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి అన్నీ తానై ఎన్నికల బరువు బాధ్యత తీసుకున్నారు. స్వయంగా పలు జిల్లాలు పర్యటిస్తూ ఎన్నికల ప్రత్యక్ష`పరోక్ష ప్రచారంలో పాల్గొన్నారు. వనరుల్ని సమకూర్చారు. గెలుపు మంత్రం జపిస్తూ మంత్రుల్ని పురమాయించారు. మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారిగా బాధ్యతలు అప్పగించి బాధ్యతలు అప్పగించారు. మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతల్లో తలమునకలై ఉండేలా నిరంతరం పర్యవేక్షించారు. అటు బిజెపిని, ఇటు బిఆరఎస్‌ను ఏక కాలంలో విమర్శలు చేస్తూ ప్రజల్లో చర్చ సాగేలా చేయడంలో రేవంత్ విజయం సాధించారు. అదే ఇప్పుడు పుర ఎన్నికల్లో విజయానికి బాటలు వేసింది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన బీఆరఎస్ అక్కడక్కడా కొన్నచోట్ల విజయం సాధించినా, గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. అందుకేనేమో ఆ పార్టీ ఎన్నికల తెల్లారే కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని పిల్లి శాపనార్థాలు చేసింది. ఇక తమదే అధికారం అంటూ హుంకరిస్తున్న బీజేపీ ఆశించిన స్థాయి ప్రజా మద్దతును కూడగట్టలేకపోయింది. మొత్తంగా కాంగ్రెస్ తనకు తిరుగులేదని నిరూపించింది.

## ప్రేమ, ఆప్యాయతలే ఆనందమయ
# జీవిత వెలుగులు




**(14 ఫిబ్రవరి "వాలంటైన్స్ దినం" సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా పాశ్చాత్య దేశాల్లో ప్రారంభమైన "వాలంటైన్స్ వారోత్సవాలు" ప్రతి ఏట ఫిబ్రవరి 07 నుంచి 14 వరకు నిర్వహించడంతో పాటు చివరి రోజు 14 ఫిబ్రవరిన "వాలంటైన్స్ దినం" లేదా "ప్రేమికుల దినం"గా కూడా పెద్ద ఎత్తున పాటించడం నేటి డిజిటల్ యువతకు అలవాటుగా మారింది. "ప్రేమ", "ఆప్యాయత"లే అమూల్య ఇంధనాలుగా ప్రపంచ మానవాళి శాంతియుతంగా గడుపుతున్నది. శిశువుకు తొలి "ప్రేమ"ను పరిచయం చేస్తుంది అమ్మ. చిరునవ్వుల శిశువు నాన్న "ఆప్యాయత"ను రుచి చూస్తుంది. అమ్మనాన్నలతో ప్రారంభమైన "ప్రేమానురాగాలు", అనంత "ఆప్యాయత"లు క్రమంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల వరకు విస్తరించి జీవితాన్ని సుసంపన్నం చేస్తుంది. ప్రేమ నిండిన హృదయాల్లో ద్వేషానికి తావు లేదు. ప్రేమానురాగాల రుచి చూడలేని అభాగ్యుల జీవితాలు గాఢాంధకారంలోనే ముగుస్తాయి. మానవ సంబంధాలతో మొదలైన "ప్రేమలు" చెట్లు, పువ్వులు, పెంపుడు జంతువులు, ఆట వస్తువులు, పుస్తకాలు లాంటి వాటి వరకు విస్తరించి వ్యక్తి జీవితంలో రంగుల సింగడిలను రుచి చూపిస్తాయి. కౌమార దశలో అబ్బాయికి అమ్మాయిని చూసినా, అమ్మాయి అబ్బాయిని చూసినా ఏదో తెలియని వ్యతిరేక ధృవాల ఆకర్షణ ప్రేమ పేరుతో ప్రారంభమవుతుంది.

రోమన్ కాథలిక్ చర్చ్‌కు చెందిన సేయింట్ వాలంటైన్ చొరవతో యువ ప్రేమికులను ఏకం చేయడం, ప్రేమకు పట్టాభిషేకం చేయడాని తన ప్రాణాలను సహితం అర్పించడం జరిగింది. ఈ రోజున యువ జంట ఒకరినొకరు మనసు విప్పి తమ ప్రేమానురాగాలను, అప్యాయతలనుధైర్యంగా వ్యక్తం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తారు. రోమన్ యువ సైనికులు పెళ్లిళ్లు చేసుకోవడాన్ని నిషేధించారు నాటి రోమన్ చక్రవర్తి క్లాడియస్–2. చక్రవర్తి విధించినా వివాహ నిషేధాజ్ఞలను బేఖాతరు చేస్తూ ప్రేమకు పట్టం కట్టడానికి పూనుకొన్న సేయింట్ వాలంటైన్ ఆ యువ జంటలను ఏకం చేస్తూ పెళ్లి పీటల వరకు తీసుకురావడం జరిగింది. తన నిషేధాజ్ఞలకు విరుద్ధంగా యువ సైనికులకు వివాహాలు చేసిన సేయింట్ వాలంటీన్‌కు క్రీ. శ. 14 ఫిబ్రవరి 269న మరణ శిక్ష విధించడంతో సేయింట్ వాలంటీన్ అమరత్వం పొందారు. తన ప్రాణాలకు తెగించి ప్రేమికులను ఏకం చేయడానికి కృషి చేసిన సేయింట్ వాలంటీన్ వర్ధంతి 14 ఫిబ్రవరి రోజున "వాలంటీన్స్ లేదా ప్రేమికుల దినం" నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.

**ప్రేమ మూడుముళ్ల బంధంగా మారాలి:**

భారతీయ సంస్కృతిలో ఇలాంటి పాశ్చాత్య పోకడలకు ఆదరణ తక్కువ. పాశ్చాత్య దేశాల యువతలో తల్లితండ్రులకు తెలియకుండా ఇలాంటి ప్రేమలు వ్యక్తం చేసుకోవడం ప్రేమికులకు సర్వసాధారణం. కొన్ని సందర్భాల్లో యువ ప్రేమికుల జంట కొంత సమయం ఉభయుల అంగీకారంతో తర్వాత విడిపోవడం కూడా సులభంగా జరుగుతుంది. సనాతన భారతంలో ప్రేమించుకున్న యువతీయువకులు రోడ్లు, పార్కులు, పబ్బుల్లో తమ ప్రేమలను వ్యక్తం చేసుకోకుండా ఒక పద్ధతిలో కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహాలు నిశ్చయం చేసుకొని మంగళ సూత్రాల మూడుముళ్లు పడిన అనంతరం మాత్రమే ఆలింగనాలు, ముద్దుల వర్షాలు లాంటి శారీరక స్పర్శలకు అనుమతి ఇవ్వబడుతుంది. అయినప్పటికీ నేటి ఆధునిక డిజిటల్ భారతీయ యువత ప్రేమకు, కామానికి తేడా తెలియకుండానే క్షణాల్లో ప్రేమించుకోవడం, ఆలింగన ముద్దుల హద్దులు దాటడం, అన్ని రకాల శారీరక సుఖాలను అనుభవించడం, అటు పిమ్మట వాయు వేగంగా విడిపోవడం కూడా చూస్తున్నాం.

**తల్లితండ్రులు కుదిర్చిన అరేంజ్డ్ మ్యారేజీలు కాని ప్రేమ వివాహాలు కాని ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే యువ ప్రేమికుల జంట వివాహ బంధంతో ఏకం కావాలని, తమ వైవాహిక జీవితాన్ని కడదాక ఆసాంతం ఆస్వాదించాలని, ఆదర్శ జంటగా ఆనంద హరివిల్లుల కుటుంబ జీవనం గడపాలని కోరుకుందాం. కామం కమ్మిన ఆకర్షణకు, అంతరంగిక ప్రేమామృత బంధాలకు మధ్య తేడాను అర్థం చేసుకొని సన్మార్గంలో తమ జీవితాలను కొనసాగించాలని మార్గనిర్దేశనం చేద్దాం. మూడుముళ్ల బంధాలు మామిడి తోరణాలు వాడిపోక ముందే విడిపోకుండా, విడాకులే కానరాని యువ భారతాన్ని కనులారా చూసితరిద్దాం.**

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# రష్యా నుంచి 288 ఎస్`400 క్షిపణుల కొనుగోలు

**రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్**
**మరింత పటిష్టం కానున్న భారత్ రక్షణ రంగం**

న్యూఢిల్లీ, నినాదం:

భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్`400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణలు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్`400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. ఆపరేషన్ సిందూర' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదే విధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్థవంతంగా ఎస్`400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్`400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలో మీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి. 200 , 150 , 40 కిలో మీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టగలవు.

## నరకాన్ని దూరం చేసే
# కాళేశ్వర, ముక్తీశ్వరులు





### మహా శివరాత్రి సందర్భంగా

అవిభక్త కరీంనగర్, నేటి జయ శంకర్ భూపాల్ పల్లి జిల్లాలోని మారుమూల ఆటవీ ప్రాంతమయమైన మహదేవ్ పూర్ మండలం పరిధిలోని గోదావరీ తీరస్థ అత్యంత ప్రాచీన కాశేశ్వర దేవస్థానం బహువిధ ప్రత్యేకతలకు నిలయంగా ఉంది. తెలుగు నేలపై ప్రముఖ త్రిలింగమనే పదం నుండి "తెలుగు" పదం రూపు దిద్దుకున్నదని చారిత్రక పరిశోధకుల భావన. గోదావరి తీరాన ఒకవైపు కాళేశ్వరం, మరోవైపు మహారాష్ట్ర ఉండగా, మహారాష్ట్ర సరిహద్దున సిరోంచ తాలూకాకు 4కిలోమీటర్ల దూరానే కాళేశ్వరం ఉంది. అవిభక్త ఆంధ్రప్రదేశ్ లోని శైవ క్షేత్రాలైన శ్రీశైలం మల్లికార్జునుడు, ద్రాక్షారామం లోని భీమేశ్వరుడు, కాళేశ్వరం లోని లోని కాళేశ్వర, ముక్తీశ్వరులు మహిమాన్వితులు. దేశంలో సరస్వతీ ఆలయాలు మూడు మాత్రమే ఉండగా, ఆదిలాబాద్ జిల్లాలోని 'బాసరలో జ్ఞాన సరస్వతి, 'కాశ్మీర్'లో బాలస రస్వతితో పాటు 'కాళేశ్వరం'లో మహా సరస్వతి ఉన్నాయి. అలాగే సూర్య దేవాలయాలు మూడే ఉంటే వాటిల్లో ఒరిస్సాలోని 'కోణార్క్', శ్రీకాకుళం లోని 'అరిసెవెల్లి'తో కూడి 'కాళేశ్వరం' ఒకటిగా ఉంది. కాళేశ్వరం బ్రహ్మతీర్థం, నర సింహ తీర్థం, హనుమత్ తీర్థం, జ్ఞాన తీర్థం, వాయు తీర్థం, సంగమ తీర్థాదులకు నెలవై ఉంది. కాళేశ్వర దేవాలయంలో దేశంలో మరె చ్చటనూ కానరాని విధంగా "ఒకే పానవట్టంపై శివుడు, యముడు" వెలసి ఉన్నారు. ఇక్కడ గోదావరి, ప్రాణహిత" నదులతో పాటుగా అంతర్వాహినిగా సరస్వతీ నది" ప్రవహించడం మూలాన "త్రివేణీ సంగమ తీరం"గా దక్షిణ కాశీగా ప్రసిద్ధి నొందుతున్నది. ఈ క్షేత్రంలో శుభానంద దేవి, శ్రీ సరస్వతి – శ్రీరామ, శ్రీ ఆదిముక్తీశ్వర, శ్రీసంఘమేశ్వర, దత్తాత్రేయ, ఆంజనేయ, సూర్య దేవాలయాలు ఉన్నాయి. ప్రధానాలయంలో ఒకే పానవట్టం పైన కాళేశ్వర, ముక్తీశ్వరులు వెలసి ఉండగా, ముక్తీశ్వరునికి రెండు నాసికా రంధ్రాలున్నాయి. ఈ రంధ్రాలలో ఎంత నీరు పోసినా, పైకి రాదు త్రివేణీ సంగమంలో అట్టి నీరు కలుస్తుందని చారిత్రక ఆధారాలు స్పష్టపరుస్తున్నాయి. కాళేశ్వరుని ముందు పూజించి, తర్వాత ముక్తీశ్వరుని పూజిస్తే, స్వర్గప్రాప్తి తప్పక కలగగలదని భక్తుల విశ్వాసం. కాళేశ్వర ప్రధానాలయానికి పశ్చిమ దిశన యమగుండం మీద సుమారు ఒక కిలోమీటరు దూరాన ఆది ముక్తీశ్వరాలయం ఉంది. దానికి చుట్టూరా ప్రకృతి సిద్ధంగా విభూతిరాళ్ళు లభించడం విశేషం. కాళేశ్వర తీర్థ, క్షేత్రం శిల్ప కళా నిలయం. బయట పడిన అనేక శిల్పాలు గత వైభవ చిహ్నాలుగా నిలిచాయి. పురావస్తు శాఖ తవ్వకాలలో బౌద్ధ విహారాల పునాదులు, గోడలు, మహా స్థూపాలు, కంచు సంబంధిత బుద్ధ భగవానుని విగ్రహాలు లభించాయి. ఆలయ ప్రవేశ ప్రదేశంలో ఉన్న యమకోణం నుండి బయటకు వెళితే యమదోషం పోగలదని భక్తుల నమ్మకం. ఇక్కడ హిందూ ముస్లింలు సోదర భావంతో సహజీవనం చేసినట్లు కాకతీయుల శిలా ఫలకాలు తెలుపు తున్నాయి. కలియుగ ప్రారంభం నుండీ ప్రసిద్ధ శైవ క్షేత్రమని కాళేశ్వర ఖండంలో పేర్కొబడింది. క్రీ.శ.1140లో చాళక్య జగదేక మల్లుని అధికార సుస్థిర ప్రయత్నంలో మంథెనను ఏలుతున్న గుండరాజును ఓడించి, కాకతీయ రెండవ ప్రోలరాజు ఈ ప్రాంతాన్ని తన రాజ్యంలో అంతర్భాగంగా చేసుకున్నాడు. అంతకు ముందు ఈ ప్రాంతం వేములవాడ చాళుక్య రాజుల పాలనలో ఉండినట్లు చెన్నూరు శాసనం ద్వారా తెలుస్తున్నది. తర్వాత కాలాన పశ్చిమ చాళుక్యుల రాజ్యంలో మంత్రపురి (మంథని) ప్రాంతాధిపతుల పాలన కింద ఉండేదని, కాకతీయుల పాలనలో చేరిన అనంతరం, కాకతి రుద్రదేవుడు, తన మంత్రియైన ఎల్లంకి గంగాధరుని పాలకునిగా నియమించినట్లు చారిత్రిక ఆధారాలున్నాయి. గంగాధరుడు కాళేశ్వరంలో శివాలయమును నిర్మించినట్లు క్రీ.శ.1171 నాటి నగునూరు శాసనంలో పేర్కొన బడింది. ఫిబ్రవరి 14 నుండి 16 వరకు మహా శివరాత్రి ఉత్సవాలకు ఈఓ ఎస్. మహేశ్, ఆధ్వర్యంలో అర్చకులు, సిబ్బంది నిర్వహించిన సమన్వయ సమావేశ నిర్ణయాలకు అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు గావిస్తున్నారు. 14న ఉదయం దీపారాధన, గణపతి పూజ, స్వస్తి పున్యాహవాచనం, రక్షా బంధనం, దీక్షా వస్త్ర ధారణ, రుత్విగ్వరణ, మృత్సంగ్రహణం, దేవత ఆహ్వానం, నవకలశా రాధన, నవగ్రహాల ఆరాధన, అగ్ని ప్రతిష్ఠ, ఊరేగింపు, ఎదురుకోలు; 15న సాయంత్రం ఉత్తరాషాఢ నక్షత్ర యుక్త కర్కాటక లగ్న మందు శ్రీ ముక్తేశ్వర శుభానందల కళ్యాణం, అక్షతా రోహణం, రాత్రి 12కు మహాభి షేకం, లింగోద్భవ పూజ, కాళరాత్రి చండీ హవనం, 16న ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పూర్ణాహుతి, సదస్యం, మహదా శీర్వచనం, పండిత సన్మానం, సాయంత్రం 4కు శ్రీ ఆది ముక్తీశ్వర స్వామి కళ్యాణం, నాకబలి, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించ నున్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

# అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

**భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం**
**బిఆరఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం**
**డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్**
**సింగరేణిలో అక్రమాలను బయట పెట్టగలిగాం**
**750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం**
**మీడియాతో బిఆరఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి13(నినాదం):**

మున్సిపల్ ఎన్నికల్లో బీఆరఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాడారని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆరఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80`90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆరఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆరఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆరఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆరఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చెల్లెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700`800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆరఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆరఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆరఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆరఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివ రావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆరఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.



## చీనాబ్ నదిపై సావల్‌కోట్ ప్రాజెక్టు

**ఇస్లామాబాద్, నినాదం:**

కశ్మీర్‌లో చీనాబ్ నదిపై భారత్ నిర్మించనున్న సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని పాకిస్థాన్ కోరింది. ఈ మేరకు భారత్‌కు లేఖ రాసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తాహిర్ వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సావల్‌కోట్ ప్రాజెక్టు అంశాన్ని ఇది వరకే ఇండస్ వాటర్ కమిషనర్ల స్థాయిలో చర్చించినట్లు తెలిపారు. ఇదే అంశంపై గతేడాది జులైలో పాక్ ఇండస్ వాటర్ కమిషనర్ భారత్‌కు లేఖ రాసినట్లు చెప్పిన ఆయన.. తాజాగా మరోసారి లేఖ రాశారని అన్నారు.'ఫిబ్రవరి 11న పాక్ ఇండస్ వాటర్ కమిషనర్, భారత్ ఇండస్ వాటర్ కమిషనర్‌కు లేఖ రాశారు. సింధు జలాల ఒప్పందం 1960 అనుసరించి సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని లేఖలో కోరారు.' అని తాహిర్ మీడియాకు వివరించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌పై భారత్ చర్యలకు ఉపక్రమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే సింధు నదీ జలాల ఒప్పందం అమలును నిలిపివేసింది.చీనాబ్ నదిపై సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలనే ప్రతిపాదన 1980ల నుంచే ఉంది. దీనిపై పాకిస్థాన్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాదాపు 40 ఏళ్లుగా పక్కన పెట్టాల్సి వచ్చింది. అయితే, సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేయడం.. దీంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకపోవడంతో ప్రభుత్వం దీనిపై సారించింది. 1856 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ.22 వేల కోట్లు ఖర్చు కానున్నట్లు అంచనా. రెండు దశల్లో దీన్ని నిర్మించనున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బలపడింది

రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హాంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆరఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆరఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హాంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.

## ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ

**అమరావతి,ఫిబ్రవరి13(నినాదం):**

ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ సాగింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష వైసిపి సభ నుంచి వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైరఅయ్యారు. తమకు వాకౌట్ చేయటం ఫ్యాషన్ అని కొందరు మాట్లాడుతున్నారని.. అది ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెప్తే వినాలని.. అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రశ్నకి ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాకాపోవడంతో సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ అయ్యారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ 'రూ.8500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇప్పటికి కేవలం రూ.700 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ.7800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పుడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది' అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ?'అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ.1859 కోట్లు చెల్లించాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా చెల్లించాం. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థులకు వారి ఖాతాల్లోకి నగదు వేస్తాం. గతంలో కొన్ని తప్పుడు విధానాల్లో అప్పటి ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నాం' అని చెప్పారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 'గత ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్లు బకాయి ఉందని చెప్పటం అవాస్తవం. ఎన్నికల కోడ్ రావటంతో ఒక్క క్వార్టర్ మాత్రమే బాకాయి పెట్టాం. అది కూడా అప్పటి ప్రతిపక్షం ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయటం వల్ల మాత్రమే పెండింగ్ పెట్టాల్సి వచ్చింది. అసలు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విపక్షనేత బొత్స గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెప్పిన దానిలో నిజం లేదు. మేము అన్నీ రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది. గత ప్రభుత్వం 4064.59 కోట్లు బకాయలు పెట్టి వెళ్ళింది. నేను మాట్లాడిన దానికి అన్నీ ఆధారాలు సభ ముందు ఉంచుతాం అని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత

అధికార దుర్వినియోగం, డబ్బు రాజకీయాలు, బెదిరింపులు అన్నింటినీ తట్టుకుని గెలిచిన బీఆరఎస్ అభ్యర్థుల విజయం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దాదాపు 700 పైగా వార్డుల్లో బీఆరఎస్ గెలుపు సాధించడం యాదచ్ఛికం కాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. పల్లె, పట్టణం తేడా లేకుండా రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించింది. ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయి. సంక్షేమ పథకాలు అటకెక్కాయి. అందువల్లనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు అనే కొరడాతో ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్‌ను గద్దె దించే శక్తి ఒక్క బీఆరఎస్ కు మాత్రమే ఉందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆరఎస్ పార్టీనే అని మొన్న పంచాయితీ ఫలితాలు, నేడు మున్సిపల్ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయన్నారు. అధికార పక్షం దౌర్జన్యాలను ఎదుర్కొని, ప్రతిపక్షంలో ఉంటూ సాధించిన ఈ ఫలితాలు బీఆరఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. పాలన గాలికి వదిలి.. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయకుండా కాలం గడుపుతున్న రేవంత్ సర్కారు భరతం పడుతూనే ఉంటం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ వైఫైల్యాలను ఎండగడుతూనే ఉంటం. ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో గులాబీ జెండా ఎగురేసేందుకు నిర్విరామ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా గెలిచి సత్తా చాటిన బీఆరఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులందరికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు ఎపి అసెంబ్లీలో బడ్జెట్

బడ్జెట్ మొత్తం దాదాపు రూ.3.45-3.50 లక్షల కోట్లు ఉండే అవకాశముందని అంచనాలున్నాయి.. అయితే, బడ్జెట్‌కు ముందే.. అంటే రేపు ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షనత ఏపీ కేబినెట్ సమావేశం జరగనుంది.. ఈ సమావేశంలో ఏపీ బడ్జెట2026-27కు ఆమోదముద్ర వేయనుంది మంత్రివర్గం.. ఆ తర్వాత ఉదయం 11.10 గంటలకు ఏపీ అసెంబ్లీ ప్రారంభం కానుండగా.. 11.15కి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసన సభలో బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు.. శాసన మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర ప్రవేశపెట్టే అవకాశం ఉంది.. ఏపీ బ్జడెట్ 2026-27 అభివృద్ధి, సంక్షేమ, మరియు ఎన్నికల హావి లను ప్రధానంగా దృష్టిపెట్టుకుని రూపొందించినట్టుగా తెలుస్తోంది.. ఈ బ్జడెట్‌లో అభివృద్ధి, సంక్షేమం, రైతు, మహిళల సంక్షేమం ప్రధానంగా ప్రాధాన్యం పొందనుంది. 'సూపర్ సిక్స' హావి లలో ఇప్పటికే నాలుగు అమలు చేస్తున్నారు. వ్యయ ప్రాధాన్యత రంగాలకు భారీ నిధులు కేటాయించబోతుంది ప్రభుత్వం.. ఇక, రేపు మధ్యాహ్నం 12.50 కి వ్యవసాయ ప్రత్యేక పద్దును అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు.. శాసన మండలిలో వ్యవసాయ పద్దును మంత్రి నారాయణ ప్రవేశపెట్టబోతున్నారు..

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

8 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తెలంగాణ జాగృతి బోణీ కొట్టింది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో హవా కొనసాగించింది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.

ఉమ్మడి జిల్లాల వారీగా మున్సిపాలిటీల్లో ఆయాపార్టీల విజయం పరిశీలిస్తే...ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆలేరు ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆరఎస్ 3, బీజేపీ 2, ఇతరులు 0), భువనగిరి ( వార్డుల సంఖ్య: 35) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 22, బీఆరఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 5), చౌటుప్పల్ ( వార్డుల సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆరఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1),మోత్కూరు ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆరఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1),పోచంపల్లి ( వార్డుల సంఖ్య:13) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆరఎస్ 5, బీజేపీ 1,ఇతరులు 1), యాదగిరిగుట్ట ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆరఎస్ 1, బీజేపీ 2, ఇతరులు 1),హుజూర్‌నగర్ ( వార్డుల సంఖ్య: 28) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆరఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 5),కోదాడ ( వార్డుల సంఖ్య: 35) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 26, బీఆరఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 6), నేరేడుచర్ల ( వార్డుల సంఖ్య: 15): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆరఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 1),సూర్యాపేట (వార్డుల సంఖ్య: 48) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 31, బీఆరఎస్ 13, బీజేపీ 1, ఇతరులు 3),తిరుమలగిరి (వార్డుల సంఖ్య: 15) : బీఆరఎస్ ( కాంగ్రెస్ 5, బీఆరఎస్ 10, బీజేపీ 0, ఇతరులు 0),చందూర్ ( వార్డుల సంఖ్య: 10) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆరఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1).,చిట్యాల ( వార్డుల సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆరఎస్ 2, బీజేపీ 0, ఇతరులు 1).దేవరకొండ ( వార్డుల సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆరఎస్ 6, బీజేపీ 1, ఇతరులు 2).హాలియా (వార్డుల సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆరఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 0).

మిర్యాలగూడ ( వార్డుల సంఖ్య: 48): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 31, బీఆరఎస్ 14, బీజేపీ 1, ఇతరులు 2).

నందికొండ (వార్డుల సంఖ్య: 12): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆరఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 0).

ఉమ్మడి మెదక్ జిల్లా బీఆరఎస్ పార్టీకి ఈ జిల్లా కంచుకోట. ఈ జిల్లాలో బీఆరఎస్ పార్టీ.. అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చింది. పలు మున్సిపాలిటీలలో బీఆరఎస్ పార్టీ తన సత్తా చాటింది. జిల్లాలో 10 మున్సిపాలిటీల్లో బీఆరఎస్ జెండా రెపరెపలాడింది. చేర్యాల ( వార్డులు సంఖ్య: 12 ): బీఆరఎస్. ( కాంగ్రెస్ 5, బీఆరఎస్ 7, బీజేపీ 0, ఇతరులు 0).,దుబ్బాక ( వార్డులు సంఖ్య: 20) : బీఆరఎస్. ( కాంగ్రెస్ 4, బీఆరఎస్ 11, బీజేపీ 2, ఇతరులు 3).,గజ్వేల్ ( వార్డులు సంఖ్య: 20) : బీఆరఎస్. ( కాంగ్రెస్ 7, బీఆరఎస్ 11, బీజేపీ 1, ఇతరులు 1).,హుస్నాబాద్ ( వార్డులు సంఖ్య: 20): కాంగ్రెస్. ( కాంగ్రెస్ 16, బీఆరఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 0).అందోలు - జోగిపేట ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 16, బీఆరఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1).గడ్డపోతారం ( వార్డులు సంఖ్య: 18) : బీఆరఎస్. ( కాంగ్రెస్ 3, బీఆరఎస్ 14, బీజేపీ 0, ఇతరులు 1).,గుమ్మడిదల ( వార్డులు సంఖ్య: 22) : బీఆరఎస్. ( కాంగ్రెస్ 4, బీఆరఎస్ 15, బీజేపీ 2, ఇతరులు 1).,ఇంద్రేశం (వార్డులు సంఖ్య: 18) : బీఆరఎస్. ( కాంగ్రెస్ 6, బీఆరఎస్ 9, బీజేపీ 2, ఇతరులు 1).,ఇస్నాపూర్ ( వార్డులు సంఖ్య: 26) : బీఆరఎస్. ( కాంగ్రెస్ 10, బీఆరఎస్ 12, బీజేపీ 0, ఇతరులు 4).

జిన్నారం ( వార్డులు సంఖ్య: 20) : బీఆరఎస్. ( కాంగ్రెస్ 6, బీఆరఎస్ 8, బీజేపీ 4, ఇతరులు 2).

కోహిర్ (వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 8, బీఆరఎస్ 5, బీజేపీ 1, ఇతరులు 2).

నారాయణ్‌ఖేడ్ (వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 11, బీఆరఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 0)

సదాశివపేట్ ( వార్డులు సంఖ్య: 26) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 17, బీఆరఎస్ 7, బీజేపీ 1, ఇతరులు 1).

సంగారెడ్డి ( వార్డులు సంఖ్య: 38) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 22, బీఆరఎస్ 10, బీజేపీ 2, ఇతరులు 4).

జహీరాబాద్ ( వార్డులు సంఖ్య: 37) : బీఆరఎస్. ( కాంగ్రెస్ 14, బీఆరఎస్ 15, బీజేపీ 3, ఇతరులు 5)

మెదక్ ( వార్డులు సంఖ్య: 32) : బీఆరఎస్. ( కాంగ్రెస్ 14, బీఆరఎస్ 15, బీజేపీ 2, ఇతరులు 1)

నర్సాపూర్ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 6, బీఆరఎస్ 5, బీజేపీ 4, ఇతరులు 0).

రామాయంపేట ( వార్డులు సంఖ్య:12) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 8, బీఆరఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 0) తూప్రాన్ ( వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 4, బీఆరఎస్ 9, బీజేపీ 3, ఇతరులు 0). ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలు కైవసం చేసుకుంది. కానీ నారాయణపేట మున్సిపాలిటీ మాత్రం బీజేపీ ఖాతాలో పడింది. ఇక అలంపూర్, అమరచింత మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. భూత్పూర్ ( వార్డులు సంఖ్య: 10) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆరఎస్ 1, బీజేపీ 2, ఇతరులు 0).దేవరకద్ర ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆరఎస్ 4, బీజేపీ1, ఇతరులు 1).కోస్గి ( వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆరఎస్ 0, బీజేపీ 0, ఇతరులు 0).

మద్దూరు ( వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆరఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 1).

మక్తల్ ( వార్డులు సంఖ్య: 15/16) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆరఎస్ 0, బీజేపీ 3, ఇతరులు 0).

నారాయణపేట ( వార్డులు సంఖ్య: 24): బీజేపీ ( కాంగ్రెస్ 7, బీఆరఎస్ 2, బీజేపీ 11, ఇతరులు 4)

అలంపూర్ ( వార్డులు సంఖ్య: 10): హంగ్ (కాంగ్రెస్ 5, బీఆరఎస్ 5 గెలుచుకుంది).గద్వాల్ ( వార్డులు సంఖ్య: 37) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆరఎస్ 11, బీజేపీ 7, ఇతరులు 3).,అయిజ ( వార్డులు సంఖ్య: 20): బీఆరఎస్ ( కాంగ్రెస్ 7, బీఆరఎస్ 13, బీజేపీ 0, ఇతరులు 0).,వడ్డేపల్లి ( వార్డులు సంఖ్య: 10): స్వతంత్రులు.. 8 వార్డుల్లో గెలుపొందారు. కాంగ్రెస్ (1), బీఆరఎస్ (1) గెలుపొందింది.,అమరచింత ( వార్డులు సంఖ్య: 10) : హంగ్ (కాంగ్రెస్ 3, బీఆరఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1),ఆత్మకూరు ( వార్డులు సంఖ్య: 10) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆరఎస్ 1, బీజేపీ 3, ఇతరులు 0)., కొత్తకోట ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆరఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 1).,పెబ్బేరు ( వార్డులు సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆరఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 0).వనపర్తి ( వార్డులు సంఖ్య: 33) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 20, బీఆరఎస్ 8, బీజేపీ 2, ఇతరులు 3).కల్వకుర్తి ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆరఎస్ 3, బీజేపీ 5, ఇతరులు 1).కొల్లాపూర్ ( వార్డులు సంఖ్య: 19) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆరఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 0).నాగర్‌కర్నూలు ( వార్డులు సంఖ్య: 24): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 18, బీఆరఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 0).షాద్‌నగర్ ( వార్డులు సంఖ్య: 28) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 22, బీఆరఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 5).కొడంగల్ ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆరఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 1).

ఆమనగల్ ( వార్డులు సంఖ్య: 15) : బీఆరఎస్ ( కాంగ్రెస్ 1, బీఆరఎస్ 8, బీజేపీ 6, ఇతరులు 0).

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ ( వార్డులు సంఖ్య: 30): బీఆరఎస్ ( కాంగ్రెస్ 12, బీఆరఎస్ 13, బీజేపీ 0, ఇతరులు 5).,స్టేషన్ ఘన్‌పూర్ ( వార్డులు సంఖ్య: 18): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆరఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 0).,నర్సంపేట ( వార్డులు సంఖ్య: 30) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 21, బీఆరఎస్ 6, బీజేపీ 1, ఇతరులు 2).,వర్ధన్నపేట ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 5, బీఆరఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 1).

పరకాల ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆరఎస్ 6, బీజేపీ 3, ఇతరులు 0).

డోర్నకల్ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆరఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 0).

కేసముద్రం ( వార్డులు సంఖ్య: 16) : హంగ్ (కాంగ్రెస్ 8, బీఆరఎస్ 8).,మహబూబాబాద్ ( వార్డులు సంఖ్య: 36): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆరఎస్ 11, బీజేపీ 1, ఇతరులు 11).మరిపెడ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆరఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 1).తొర్రూర్ ( వార్డులు సంఖ్య: 16): బీఆరఎస్ ( కాంగ్రెస్ 7, బీఆరఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 0).భూపాలపల్లి ( వార్డులు సంఖ్య: 30) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆరఎస్ 10, బీజేపీ 2, ఇతరులు 2).ములుగు ( వార్డులు సంఖ్య: 20): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆరఎస్ 5, బీజేపీ 1, ఇతరులు 2). ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ..చొప్పదండి ( వార్డులు సంఖ్య: 14) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆరఎస్ 1, బీజేపీ 3, ఇతరులు 0).హుజూరాబాద్ ( వార్డులు సంఖ్య: 30) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆరఎస్ 8, బీజేపీ 5, ఇతరులు 1).జమ్మికుంట ( వార్డులు సంఖ్య: 30): బీఆరఎస్ ( కాంగ్రెస్ 10, బీఆరఎస్ 12, బీజేపీ 4, ఇతరులు 4).ధర్మపురి ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆరఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 0).జగిత్యాల ( వార్డులు సంఖ్య: 50): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 23, బీఆరఎస్ 4, బీజేపీ 6, ఇతరులు 17).కోరుట్ల ( వార్డులు సంఖ్య: 33) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 18, బీఆరఎస్ 8, బీజేపీ 6, ఇతరులు 1).మెట్‌పల్లి ( వార్డులు సంఖ్య: 26) : బీజేపీ ( కాంగ్రెస్ 6, బీఆరఎస్ 6, బీజేపీ 10, ఇతరులు 4).

రాయికల్ ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 3, బీఆరఎస్ 3, బీజేపీ 5, ఇతరులు 1).సిరిసిల్ల ( వార్డులు సంఖ్య:39): బీఆరఎస్ ( కాంగ్రెస్ 6, బీఆరఎస్ 27, బీజేపీ 5, ఇతరులు 1).వేములవాడ ( వార్డులు సంఖ్య: 28): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆరఎస్ 5, బీజేపీ 8, ఇతరులు 2).మంథని ( వార్డులు సంఖ్య: 13) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆరఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 1).పెద్దపల్లి ( వార్డులు సంఖ్య: 36) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 27, బీఆరఎస్ 1, బీజేపీ 1, ఇతరులు 7).సుల్తానాబాద్ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆరఎస్ 1, బీజేపీ 1, ఇతరులు 1).ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రులు హవా చాటారు. ఏదులాపురం ( వార్డులు సంఖ్య: 32) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 24, బీఆరఎస్ 2, బీజేపీ 0, ఇతరులు 6).,కల్లూరు ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆరఎస్ 7, బీజేపీ 0, ఇతరులు 1).,మధిర ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 18, బీఆరఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 3).,సత్తుపల్లి ( వార్డులు సంఖ్య: 23) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 17, బీఆరఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 0).వైరా ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆరఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 3).అశ్వారావుపేట ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 17, బీఆరఎస్ 2, బీజేపీ 1, ఇతరులు 2).ఇల్లెందు ( వార్డులు సంఖ్య: 24) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆరఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 2).ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇలావుంది. ఆదిలాబాద్ ( వార్డులు సంఖ్య: 49): బీజేపీ ( కాంగ్రెస్ 11, బీఆరఎస్ 6, బీజేపీ 21, ఇతరులు 11).భైంసా ( వార్డులు సంఖ్య: 26): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 1, బీఆరఎస్ 2, బీజేపీ 13, ఇతరులు 3).ఖానాపూర్ ( వార్డులు సంఖ్య: 12): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 3, బీఆరఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 1).నిర్మల్ ( వార్డులు సంఖ్య: 42): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 24, బీఆరఎస్ 2, బీజేపీ 13, ఇతరులు 3).ఆసిఫాబాద్ ( వార్డులు సంఖ్య: 20): బీఆరఎస్ ( కాంగ్రెస్ 7, బీఆరఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 4).కాగజ్ నగర్ ( వార్డులు సంఖ్య: 30): బీఆరఎస్ (కాంగ్రెస్ 9, బీఆరఎస్ 11, బీజేపీ 5, ఇతరులు 5).బెల్లంపల్లి ( వార్డులు సంఖ్య: 34) : హంగ్.. (కాంగ్రెస్ 14, బీఆరఎస్ 14, బీఆరఎస్ 1, బీజేపీ 5, ).

చెన్నూరు ( వార్డులు సంఖ్య: 18): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆరఎస్ 4, బీజేపీ 2, ఇతరులు 1).

క్యాతనపల్లి ( వార్డులు సంఖ్య: 22): బీఆరఎస్ ( కాంగ్రెస్ 7, బీఆరఎస్ 10, బీజేపీ 0, ఇతరులు 5).

లక్షెట్టిపేట ( వార్డులు సంఖ్య: 15): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆరఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 0).

రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల ( వార్డులు సంఖ్య: 18): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆరఎస్ 4, బీజేపీ 3, ఇతరులు 0).ఇబ్రహీంపట్నం ( వార్డులు సంఖ్య: 24): బీఆరఎస్ ( కాంగ్రెస్ 8, బీఆరఎస్ 13, బీజేపీ 2, ఇతరులు 1).

మొయినాబాద్ ( వార్డులు సంఖ్య: 26): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆరఎస్ 7, బీజేపీ 4, ఇతరులు 5).

శంకర్‌పల్లి ( వార్డులు సంఖ్య: 15): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆరఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 2).

పరిగి ( వార్డులు సంఖ్య: 18): హంగ్ ( కాంగ్రెస్ 8, బీఆరఎస్ 8, బీజేపీ 0, ఇతరులు 2).

తాండూర్ ( వార్డులు సంఖ్య: 36) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆరఎస్ 12, బీజేపీ 3, ఇతరులు 2).

వికారాబాద్ ( వార్డులు సంఖ్య: 34) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆరఎస్ 11, బీజేపీ 4, ఇతరులు 3).

అలియాబాద్ ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆరఎస్ 7, బీజేపీ 3, ఇతరులు 2).

మూడుచింతలపల్లి ( వార్డులు సంఖ్య: 24) : బీఆరఎస్ ( కాంగ్రెస్ 9, బీఆరఎస్ 14, బీజేపీ 1, ఇతరులు 0).

ఎల్లంపేట ( వార్డులు సంఖ్య: 24): బీఆరఎస్ ( కాంగ్రెస్ 8, బీఆరఎస్ 12, బీజేపీ 4, ఇతరులు 0).

ఉమ్మడి నిజామాబాద్‌లో ఆర్మూరు ( వార్డులు సంఖ్య: 36) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆరఎస్ 5, బీజేపీ 8, ఇతరులు 4).భీమ్‌గల్ ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆరఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 0).

బోధన్ ( వార్డులు సంఖ్య: 38) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 17, బీఆరఎస్ 5, బీజేపీ 3, ఇతరులు 13).

బాన్సువాడ ( వార్డులు సంఖ్య: 19) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆరఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 2).

బిచ్కుంద ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆరఎస్ 2, బీజేపీ 0, ఇతరులు 0).

కామారెడ్డి ( వార్డులు సంఖ్య: 49) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆరఎస్ 10, బీజేపీ 18, ఇతరులు 2).

ఎల్లారెడ్డి ( వార్డులు సంఖ్య: 12): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆరఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 1).

ఈఫలితాల అనంతరం హంగ్ ఏర్పడిన కొన్నిచోట్ల క్యాంప్ రాజకీయాలు మొదలయ్యాయి. 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను ఎన్నుకుంటారు.

## ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్ ప్రారంభం

రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎం-రాహత్ పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఈ సమయంలో వైద్యం అందితే ప్రాణాపాయం చాలా వరకూ తగ్గిపోతుంది. ఇంతటి కీలక సమయంలో నిధుల కొరత కారణంగా వైద్యసేవల్లో జాప్యం జరగకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. పీఎం రాహత్ పథకంలో రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల మేర తక్షణ వైద్య సాయం అందుతుంది. కాబట్టి, ఆసుపత్రి వర్గాలు వెంటనే వైద్యం ప్రారంభించాల్సి ఉంటుంది. తమ వద్ద తగిన సౌకర్యాలు లేకపోతే ఆసుపత్రి యాజమాన్యం స్వయంగా అంబులెన్స్‌లో మరో ఆసుపత్రికి పంపించాలి. బాధితుడు డిశ్చార్జ్ అయ్యాక ఆసుపత్రి యాజమాన్యాలు సంబంధిత ప్యాకేజీల మేరకు బిల్లులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ దిశగా మహిళలకు పలు రంగాల్లో కేంద్రం శిక్షణ ఇస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే సుమారు 3 కోట్ల మంది మహిళలు తమ కుటుంబ సగటు ఆదాయాన్ని రూ.లక్షకు పెంచుకోగలిగారు. నిర్దేశిత సమయానికంటే ముందే ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ నేపథ్యంలో లఖ్‌పతీ దీదీల సంఖ్యను 2029 మార్చి నాటికి తొమ్మిది కోట్లకు చేర్చేలా కొత్త లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశిరచారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## హంగ్ మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్

దాంతో ఆయా మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్‌కు తెరలేచింది. మ్యాజిక్ ఫిగర్ కోసం అప్పుడే బేరసారాలు మొదలయ్యాయి. చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో స్వతంత్రులు, ఎక్స్ అఫిషియో సభ్యులు కీలకం కానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తం 16 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. ప్రజలు హంగ్ తీర్పు ఇచ్చిన మున్సిపాలిటీల్లో పరకాల, అలంపూర్, నర్సాపూర్, జిన్నారం, కేసముద్రం, ఇస్నాపూర్, ఆసిఫాబాద్, జమ్మికుంట, జనగామ, కామారెడ్డి, అమరచింత, కోహీర్, దేవరకద్ర, ఆసిఫాబాద్, వేములవాడ, రాయికల్, జహీరాబాద్, మహబూబాబాద్, ఆలియాబాద్, బోధన్, గద్వాల, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇప్పటివరకు వెల్లడైన ఫలితాల ప్రకారం.. బీఆరఎస్ పార్టీ తన ఖాతాలో 24 మున్సిపాలిటీలు వేసుకుంది. సంగారెడ్డి జిల్లాలోని గడ్డపోతారం, ఇంద్రేశం, గుమ్మడిదల.. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ, మహబూబాద్ జిల్లాలోని తొర్రూరు, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ నేరేడుచర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చందూరు, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, అశ్వారావుపేట, స్టేషన్ ఘన్‌పూర్, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్‌ఘన్‌పూర్, మధిర మున్సిపాలిటీల్లో గెలిచింది. కాగా అనూహ్య రీతిలో వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఇక ఇతర పార్టీలు ఏ మున్సిపాలిటీలోనూ అధికారానికి దరిదాపుల్లో లేవు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీని బీఆరఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు గాను బీఆర్ఎస్ 12, కాంగ్రెస్ 8, బీజేపీ 4 స్థానాలను దక్కించుకుంది. బీఆరఎస్ కు చెందిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు విస త ప్రచారం నిర్వహించి బీఆరఎస్ అభ్యర్థుల గెలుపునకు అవిరాళంగా క షి చేశారు.

## బుచ్చయ్యా తాతా అంటూ లోకేశ్ పలకరింపు

**సీనియర్ ఎమ్మెల్యేతో లోకేశ్ ఆప్యాయ సంభాషణ**

అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడోరోజు శుక్రవారం లాబీల్లో ఆసక్తికర సంఘటన కనిపించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం రాజమహేంద్రవరం రూరల్ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. బుచ్చయ్య తాత అంటూ ఆప్యాయంగా పలకరించారు. లాబీల్లో బుచ్చయ్య ను ఆలింగనం చేసుకొని సరదాగా కబుర్లు చెప్పుకున్నారు. క్కనే ఉన్న మీడియా ప్రతినిధులకు చూపించి ఆయన కళ్లజోడు గోల్డ్, వాచ్ గోల్డ్, రింగ్ గోల్డ్, ఫోన్ గోల్డ్, పెన్ గోల్డ్ అంటూ ఛలోక్తులు విసిరారు. మనిషి కూడా గోల్డ్ అంటూ కితాబిచ్చారు. కానీ ఆయన వేసుకున్న షర్ట్ మాత్రం పూర్తి స్టైలిష్ షర్ట్ అని చమత్కరించారు.

# జగన్ ఐదేళ్ల పాలన ఓ విధ్వంసం

**మొదటిపేజీ తరువాయి**

శుక్రవారం ఏపీ అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ అనంతరం చంద్రబాబు సాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. చట్టసభ అనేది ప్రజా దేవాలయమన్నారు. ఇటీవల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించామని తెలిపారు. సభలోని సభ్యులకంటే.. మాక్ అసెంబ్లీలోని విద్యార్థులే చక్కగా ప్రసంగించారని కొనియాడారు. ఒకప్పుడు ఈ అసెంబ్లీ అనుచిత వ్యాఖ్యలకు నమూనాగా ఉండేదన్నారు. అసెంబ్లీలో తనకు జరిగిన అవమానానికి నాడు కన్నీళ్లు పెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. 2019-2024 మధ్య తనలా కన్నీళ్లు పెట్టుకున్న వారెందరో ఉన్నారని ప్రస్తావించారాయన. కూటమి ప్రభుత్వ హయాంలో 20 నెలల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. భూములిచ్చిన రైతులకు మనం ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. అభివృద్ధి చేసి ఎ[illegible]లాట్లు ఇస్తామని చెప్పామని తెలిపారు. నోటీసులివ్వకుండా నన్ను అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ విశాఖ పర్యటనకు వెళ్తే అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. నాడు మమ్మల్ని అడ్డుకున్న వాళ్లు.. నేడు నీతులు చెబుతున్నారని విమర్శించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కలిశాయని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పొత్తు పెట్టుకున్నామని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తుంటారని.. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం సెట్‌క్రేట్‌తో తమను గెలిపించారని తెలిపారు. పెన్షన్ల కోసం ఏటా రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఏదీ లేదని చెప్పుకొచ్చారు. ఈ ఏడాదిలో 1,000 ఏసీ బస్సులను తీసుకొస్తున్నామన్నారు. 20 నెలల్లో ఇంత చేయగలిగామా.! అని ఆశ్చర్యపోయేలా అందరూ సహకరించారని తెలిపారు. విభజన జరిగడం వల్ల రాష్ట్రానికి కొంత మేర నష్టం వాటిల్లిందని ప్రస్తావించారు. నాడు ఏ వైపూ తాను సపోర్టు చేయకుండా తటస్థంగా ఉన్నానని వివరించారు. 2014-2019 మధ్య ఏడాదిలోనే అసెంబ్లీ కట్టామని.. ఇక్కడ అసెంబ్లీ రావడానికి కారణం 29వేల మంది రైతులు 33 వేల ఎకారాల భూమిని ఇచ్చారని తెలిపారు. వారికి పైసా కూడా ఇవ్వలేకపోయామన్నారు. అయితే అదే టెంపో కంటిన్యూ అయి ఉంటే రికవర్ అయ్యేవాళ్లమని చెప్పుకొచ్చారు. నాడు ముగ్గురు కలిసి పోటీ చేశామని.. కేంద్రం కూడా భాధ్యత తీసుకోవాల్సి వచ్చిందని సీఎం పేర్కొన్నారు. 'రాష్ట్రంలో వైసీపీ హయాంలోని విధ్వంసంపై 7 శ్వేతపత్రాలు ఇచ్చాం. సంక్షేమంలో ఎవ్వరూ ఊహించని విధంగా ప్రపంచంలోనే అతిపెద్ద డీబిటీ ప్రోగ్రాం చేస్తున్నాం. రూ.2700 కోట్లు నెలకు ఈ పథకం కింద ఇస్తున్నాం. బకాయిలు కూడా ఇచ్చాం. పిల్లలందరికి తల్లికి వందనం పథకం కింద రూ.10,700 కోట్లు ఇచ్చాం. స్త్రీశక్తి ద్వారా సుమారు 443 కోట్ల మంది ప్రయాణం చేశారు. ఈ విషయంలో ఆర్టీసీని అభినందిస్తున్నా. ఈ ప్రోగ్రాం సక్సెస్ మాత్రమే కాదు.. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చింది. త్వరలో మరో వెయ్యి ఏసీ బస్సులు తెస్తాం. మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల నగదును రైతుల అకౌంట్లలో వేస్తాం. అన్ని నియోజకవర్గాల్లో అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేస్తున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇకపోతే ప్రతిపక్ష పార్టీ నేత రోడ్డుపైకి వస్తున్నాడంటే ఏం జరుగుతుందోననే భయం ప్రజల్లో నెలకుంటోందన్నారు. ఎక్కడికి వెళ్లినా దౌర్జన్యం, రోడ్డంతా బ్లాక్ చేయడం వంటివి చేస్తున్నారు. గుంటూరు నుంచి విజయవాడ వెళ్లాలంటే ఆరు గంటలా?ఆ సమయంలో ప్రజలు నరకం అనుభవించాలా?జాతీయ రహదారులపై సమావేశాలు పెట్టకూడదని స్పష్టమైన ఆదేశాలున్నా పట్టించు కోవడం లేదు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం సున్నితమైన సమస్య. దీనిపై ఎక్కువ మాట్లాడకూడదనుకున్నా. కొంతమంది కావాలనే భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. వేంకటేశ్వర స్వామి విషయంలో తెలిసి కానీ.. తెలియక కానీ తప్పు చేయను. నిద్ర రానప్పుడు ఆయన్ను తలచుకుంటే వచ్చేస్తుంది. రాష్ట్రంలోని అన్ని ఆలయాలను ప్రక్షాళన చేశాం. తిరుమల లడ్డూ కల్తీకి.. హెరిటేజ్‌కు ఏం సంబంధం?ప్రభుత్వం నుంచి ఆ సంస్థ ఒక్క పైసా కూడా అడగలేదు. పత్రిక ఉంది కదా అని పెద్ద హెడ్‌లైన్లు పెడుతున్నారు. వాళ్ల ఉద్దేశం బ్రాండ్ దెబ్బతీయడమే. బ్రాండ్ డ్యామేజ్ చేస్తే హెరిటేజ్‌కు నష్టం వస్తుందనేది వాళ్ల భావన అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఎల్లంపేట గడ్డ బీఆర్ఎస్‌కు ఎదురులేని జీవగడ్డ



**జవహర్‌నగర్, ఫిబ్రవరి 13 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలోని ఎల్లంపేట మున్సిపాలిటీలో బి ఆర్ఎస్ అభ్యర్థులు సత్తాచాటి ఎదురులేని గెలుపును సాధించారు. ఈ మేరకు శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఎల్లంపేటలో పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించడంతో జవహర్ నగర్ నాయకులు సంబరాలు చేసుకున్నారు .ఈ సందర్భంగా జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభంజనం సృష్టించిందని ప్రజల్లో ఆదరణ తగ్గలేదు అనేందుకు ఈ ఎన్నికలే నిదర్శనం అన్నారు. గత 10 ఏండ్ల లో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ ను అభివృద్ధి పథంలోకి నడిపించారని బిఆర్ఎస్ చేసిన ప్రగతి పనులకు, సంక్షేమానికి, ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంగీత రాజశేఖర్, పల్లపు రవి, ఉద్యమకారుల ఫోరం జవహర్ నగర్ అధ్యక్షుడు సుధాకర్ చారి, మాజీ కోఆప్షన్ సభ్యురాలు శోభా రెడ్డి, నాయకులు మహేష్, కాసిం తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలికల బాలికల ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన



**అల్వాల్, ఫిబ్రవరి 13 (నినాదం):** అల్వాల్ బాలికల ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) నిర్వహించారు. ఈ కార్యక్రమం అగస్త్య ఫౌండేషన్ మరియు భారతి ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్నామని హెచ్ఎం శకుంతల దేవి తెలియపరిచారు అన్ని రకాల సజీవంగా మేక గుండె ఊపిరితిత్తులు మెదడు కాలేయం వంటి ప్రదర్శనలు ఉంచారు ఈ కార్యక్రమంలో స్కూలు విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయులు సునీత, హారతి, మేరీ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి శివాలయాలు ముస్తాబు



**అల్వాల్, ఫిబ్రవరి 13 (నినాదం):** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని ప్రాచీన శివాలయాలు శివరాత్రికి అందంగా ముస్తాబవుతున్నాయి. టెంపుల్ అల్వాల్ లోని శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర ఆలయం. వెంకటాపురంలో చంద్రమౌళీశ్వర ఆలయం. మచ్చ బొల్లారం శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర ఆలయం. ఓల్డ్ ఆల్వాల్ లో శివాలయాలు శివరాత్రికి వేడుకలు జరుపుకునేందుకు నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శివాలయాలు దర్శించుకుంటే భక్తుల కోరికలు నెరవేర్తాయని నమ్మకం.శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయం దేవుని అల్వాల్లో 12 ఫిబ్రవరి నుండి 16 ఫిబ్రవరి వరకు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు చేశామని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమార్చన రుద్ర హోమము నిర్వహించారు.

## ఘనంగా పే ప్యాలెస్ ప్లే స్కూల్ వార్షికోత్సవం




**అల్వాల్, ఫిబ్రవరి 13 (నినాదం) :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటాపురం టెలికం కాలనీలోని ప్లే ప్యాలెస్ ప్లే స్కూల్ లో ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్య బోధన చేపట్టి బంగారు భవిష్యత్తు పునాదులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులకు విద్యాబోధనతోపాటు సంస్కృతం విభాగం. క్రీడలలో రాలించాలని ఎమ్మెల్యే సూచించారు. చిన్నపిల్లల సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న వారికి మెమెంటోస్ ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. నిర్వాహకులు ప్రశాంత్, వెన్నెల, టిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్ ,శ్రీనివాస్, డోలి రమేష్ ,విద్యార్థులు విద్యార్థులకు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధికి ప్రాధాన్యమివ్వాలి

**బిఆర్ఎస్.ఎల్పి విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద**





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద గాజుల రామారం 125 డివిజన్ దేవేందర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "తాజ్ బేకరి" షాపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వయం ఉపాధి ద్వారా వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని, ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఇలాంటి వ్యాపారాలు ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా మరికొంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి, వ్యాపార అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే బేకరీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిజేస్తూ, వినియోగదారులకు సరసమైన ధరలతో, నాణ్యమైన ఆహార పదార్థాలు అందిస్తూ వ్యాపారం మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కస్తూరి బాలరాజు, పాక్స్ చైర్మన్ పరుష శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ సాయి, మాక్బూద్ భాయ్, చెట్ల వెంకటేష్, నాగేష్, సుంకరి చందు, తారా సింగ్, దాసరం లక్ష్మణ్, రాజు, జునైద్, శివ నాయక్, నవీన్, చందు గౌడ్, ఉపేందర్ రెడ్డి, సుంకరి శివ, లక్ష్మి, సంపంగి నరసింహ, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రద్ధతో నేర్చుకుంటేనే బంగారు భవిష్యత్

**పరీక్షలలో విజేతలుగా నిలవడానికి దృఢ సంకల్పం పట్టుదల అవసరం**

**9వ, 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో మోటివేటర్ అభిషేక్ సింగంశెట్టి**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం):** పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించుటకు, పరీక్షలలో విజేతలుగా నిలవడానికి దృఢ సంకల్పం, పట్టుదల ఉంటే అత్యుత్తమ ఫలితాలు ఎలా పొందవచ్చు అనే విషయంపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని భాగ్యలక్ష్మి కమిటీ హాల్లో టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సత్యవాణి విద్యానికేతన్ హై స్కూల్, టి విఆర్ మాడల్ హై స్కూల్, టి విఆర్ చింతల్, బచ్పన్ ఒలంపియాడ్ చింతల్, టి విఆర్ గీతాంజలి బచ్పన్ ఆర్ నగర్ విద్యాసంస్థల కు చెందిన విద్యార్థిని విద్యార్థులకు మానసిక తత్వవేత్త, మోటివేటర్( పర్సనాలిటీ డెవలప్మెంట్ అండ్ కెరీర్ గైడెన్స్) అభిషేక్ సింగంశెట్టిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకొనుటకు బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకొనుటకు కావలసిన విద్యా ప్రాముఖ్యతను ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆయన వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో టివిఆర్ విద్యాసంస్థలలో చదువుతున్న 9వ, 10 వ తరగతుల విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి ఆదేశాల మేరకు టివి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థుల మానసిక దృఢత్వం, ప్రస్తుత పోటీ ప్రపంచానికి ధీటుగా తీర్చిదిద్దుటలో అవగాహన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షలకు ఎలా సిద్ధం అవ్వాలో సింగంశెట్టి సోదాహరణంగా వివరించారు. అవలీలగా చంద్రమండలాన్ని చేరే శక్తి యుక్తులు ఉన్న యువత ఎక్కడ గతితప్పితున్నారో తెలిపారు. వృధా చేసిన కాలం విలువ "లెర్నింగ్ "లేనిదే " అర్నింగ్ " ఉండదు అని వివరించారు. మాజీ క్రీడాకారిణి పి.వి సింధుని ఉదహరించి మంచి క్రీడాకారిణిగా దేశానికి పేరు, తండ్రి కోరికను , కలెక్టర్‌గా ఉద్యోగం సాధించి తల్లి కోరికను నెరవేర్చిందని పేర్కొన్నారు. నేటి తరం విద్యార్థులు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని అటు తల్లిదండ్రులకు, ఇటు పాఠశాలకు, గురువులకు గొప్ప పేరు తీసుకొచ్చేలా జీవితాన్ని మలచుకోవాలని అందుకు తగిన మెలుకువలు వర్ణించారు. కేవలం మార్కులే కాకుండా క్రమశిక్షణతో, పట్టుదలతో ఇష్టాన్ని పెంచుకొని చదివితే విజయం మీ సొంతం అవుతుందన్నారు. ఆకలితో ఉన్న పులి ఆహారాన్ని ఎలా వేటాడుతుందో, బంగారు జీవితాన్ని ఇచ్చే చదువు అనే జ్ఞానాన్ని మీరు వేటాడి సోదించి సాదించాలని మీ తరం భవిష్యత్తును మార్చుకోవాలని ఈ సందర్భంగా అభిషేక్ సింగంశెట్టి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## వైభవంగా కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు

**ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి**





**మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 13 (నినాదం):** కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలను ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గం కీసర మండలం కిసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి నుండి 18-2-2026 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను శుక్రవారం మాఘబహుళ ఏకాదశి ఉదయం గణపతి పూజ కార్యక్రమంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక వైభవానికి నిలువుటద్దం ఈ కేసరి గిరి క్షేత్రమని జాతరకు ఈసారి సుమారుగా ఐదు నుండి ఆరు లక్షల మంది భక్తులు హాజరవుతారని తెలిపారు. ఆధ్యాత్మిక నిలయానికి దైవభక్తికి అంతశక్తికి కేసర గిరి క్షేత్రం నిలయంగా నిలుస్తుంది అని తెలిపారు.బ్రహ్మోత్సవాలుఅంతకుముందు ఆలయం లో స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కీసర గుట్ట జాతర కార్యక్రమంలో మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడాపోటీలు భక్తులను ఎంతగానో అలరించాయి.

# క్రమశిక్షణ, పట్టుదలతోనే అభివృద్ధి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం) :** కుత్బుల్లాపూర్ డివిజన్ బీరప్ప నగర్ లో, షైన్ కార్ వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.. ఏ రంగంలోనైనా క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే విజయం సాధించ గలరన్నారు. షైన్ కార్ వాషింగ్ సెంటర్ యాజమా న్యానికి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షైన్ కార్ వాషింగ్ సెంటర్ ప్రొప్రైటర్ రాజు సింగ్,సాయి, నవీన్, కమలాకర్,సికిందర్, ఉత్తేజ్ గౌడ్,అనిల్, రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిబిరం



**సిద్దిపేట ఫిబ్రవరి 13(నినాదం):** కొండపాక మండలం వెలికట్ట గ్రామం లో సర్పంచ్ బూర్గుల మానస సురేందర్ రావు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో వార్డు నెంబర్ ఇంగాల ముత్యంరావు నట్టల మందు గోపాలమిత్ర డాక్టర్ శ్రీనివాస్ గోపాలమిత్ర సుప్రవైజర్ సత్తార్ గోపాలమిత్ర ఎన్ నర్సింలు, యాదగిరి నాల్గాం లక్ష్మణ్ ఐలయ్య బూర్గుల రాజు సిద్దం చంద్రశేఖర్ శ్రీను హరీష్ రైతులు పాల్గొన్నారు.

# కీసర బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వచ్ఛతకు పెద్దపీట

**కీసర సర్కిల్ డిసి ఎన్. వసంత**




**మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 13 (నినాదం):** తెలంగాణలోని పేరు ప్రఖ్యాతులుగాంచిన శైవ క్షేత్రం కీసర శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు సందర్శకులకు ఎటువంటి దోమల బెడద లేకుండా కీసరగుట్ట పరిసరాల యందు ఫాగింగ్ చేసి శుభ్రత పరిశు భ్రతలో స్వచ్ఛ కీసరగుట్టగా తీర్చిదిద్దామని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత తెలిపారు. కేసరిగిరి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కీసరగుట్ట గుడి ఆలయ పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా మురుగునీరు తదితర వ్యర్థాలు నిలువ ఉండకుండా తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఈ సంతోష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్ ఘన విజయం

**దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి**




**దుబ్బాక ఫిబ్రవరి 13( నినాదం):** ఈరోజు దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఎన్నికల్లో మున్సిపాలిటీ వార్డులు 20 స్థానాలకు 11 స్థానాలు టిఆర్ఎస్ పార్టీ గెలుపొందిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీపై అపార విశ్వాసం ఉంచి భారీ విజయాన్ని అందించిన దుబ్బాక పట్టణ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం, కార్యకర్తల సమిష్టి కృషితో , నాయకత్వంపై నమ్మకం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు.ఎన్నికల సమయంలో శ్రమించి పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దుబ్బాక అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు తమపై ఉన్న బాధ్యతను మరింత పెంచిందన్నారు. మున్ముందు మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దుబ్బాకను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

## చిట్యాల మున్సిపాలిటీలో ట్రాన్స్‌జెండర్ గెలుపు



**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 13 (నినాదం):** నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీలో సంచలన విజయం నమోదైంది. 1వ వార్డులో కాంగ్రెస్ బలపర్చిన సీపీఎం అభ్యర్థి జిట్ట నగేశ్ పై ఇండిపెండెంట్ అభ్యర్థి నాగిళ్ల సుధాకర్ (ట్రాన్స్ జెండర్) 109 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.రాష్ట్రంలో మొదటిసారిగా ట్రాన్స్ జెండర్ గెలుపొందారు. తనను గెలిపించిన ప్రజలకు శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థి అలివేలు చంటిబాబు గెలుపు



**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 13( నినాదం):** 22 వ వార్డు నుండి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఎలుగురి అలివేలు చంటిబాబు శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఫలితాలలో కౌన్సిలర్ గా గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజల ఆశీర్వాదంతో తాను విజయం సాధించానని వార్డు అభివృద్ధి తన లక్ష్యమని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేస్తానని తెలిపారు. తన గెలుపుకు కృషిచేసి ఆశీర్వదించిన ప్రతి ఓటర్ కు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## డిసి కృష్ణమోహన్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13 (నినాదం):** జిహెచ్ఎంసి నార్సిగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డిని మణికొండ కాంగ్రెస్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను మణికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్, కలిసి మహాశివరాత్రి, రంజాన్ పండుగలను సజావుగా జరుపుకోవడానికి ప్రజలకు సరైన సౌకర్యాలను ట్రాఫిక్, పారిశుద్ధ్యం, త్రాగునీరు వంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని కమిషన్ కోరమని వారు తెలియజేశారు ఈ సందర్భంగా కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి ప్రజలకు సౌకర్యవంతమైన వసతులు కల్పిస్తామని ఆయన ఆమె ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ దేవ్, లక్ష్మీనారాయణ, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్మపల్లి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన



**చింతపల్లి, ఫిబ్రవరి 13(నినాదం):** మండలంలోని కుర్మపల్లి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కె. హరీష్ , విద్యాశాఖ మంత్రిగా ఇ. చందన, ఎమ్మెల్యేగా కె. హరీష్, ఎంపీగా ఎ. కార్తీక్ ,కలెక్టర్‌గా అక్షిత , డీఈఓ గా ఇ. చరణ్ , డీవైఈఓ గా వి. చరణ్ , సర్పంచ్‌గా బి. శివ శంకర్ , విద్యార్థులు విధులు నిర్వహించి పలువురి ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు జి. శ్రీధర్ విద్యార్థులందరికీ భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పద్మా చారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో జరిగిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ ఓర్వడం లేదు

- సిద్దిపేట అభివృద్ధిపై కాంగ్రెస్ పగబట్టింది
- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



**సిద్దిపేట ఫిబ్రవరి 13 (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటున్నదని, బిఆర్ఎస్ హయాంలో మంజూరైన నిధులను వెనక్కి తీసుకెళ్లి అభివృద్ధి జరగకుండా పగబట్టిందని మాజీమంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. సిద్దిపేట పట్టణంలోని రెడ్డి సంక్షేమ భవన్ లో బిజెపి నుంచి పలువురు యువకులు మాజీమంత్రి హరీశ్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ రాజకీయంగా లబ్ధి పొందేందుకు మంత్రులు, ఎంపీలు సిద్దిపేట అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ ను విమర్శించారన్నారు. ఉద్యమంలో, ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ ను ఇక్కడే ప్రారంభించుకున్నామని, ఆ తరువాత ఉద్యమాన్ని మలుపు తిప్పిన చరిత్ర ఉందని, అందుకే సిద్దిపేట కు ఒక ప్రత్యేకత ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలంటూ ఏ పండుగ ఉన్నా ఒక్క రోజు కూడా నిరాహార దీక్ష ఆగకుండా ఏకధాటిగా 1530 రోజులు దీక్ష శిబిరాన్ని నిర్వహించామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే దీక్ష శిబిరాన్ని తీసేశామని చెప్పారు. దీక్ష శిబిరం నిర్వహించినన్ని రోజులు ఎంతోమంది మేధావులు శిబిరాన్ని సందర్శించారని గుర్తు చేశారు. గతంలో ఎక్కడ చూసినా సిద్దిపేట పట్టణం చెత్త చెత్తగా కనిపించేదని, సిద్దిపేట పట్టణ ప్రజల సహకారంతో మహా నగరాల్లో లేని యూజీడితో పాటు, పట్టణానికి నలుదిక్కుల పచ్చదనంతో స్వాగతం పలికేలా ఎంతో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా మల్లన్న సాగర్ నుండి ఎల్ఎండి నుండి వసతి కల్పించామని, దాంతోపాటు తాగునీటికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు 50 ఏళ్ల ముందుచూపుతో రింగు మెన్ ను కూడా నిర్మించుకున్నామని చెప్పారు. 1985లో సిద్దిపేట జిల్లా కావాలి అని నాడు కెసిఆర్ దరఖాస్తు వినతి పత్రం ఇచ్చారని అయినప్పటికీ అది సాధ్యం కాలేదని, ఇచ్చిన చేతులతోనే జిల్లాను ఏర్పాటు చేసుకున్నామన్నారు. సిద్దిపేటకు రైలు రావడం ఓ కలాని దాన్ని బిఆర్ఎస్ హయాంలో నిజం చేసుకున్నామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రైల్వే పనులన్నీ ఆపేసాయని మండిపడ్డారు. త్వరలోనే ఉత్తర భారతదేశానికి సిద్దిపేట నుంచి ప్రయాణ సౌకర్యం ఉండేలా తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. సిద్దిపేటకు గోదావరి నీళ్లు వస్తాయని ఎవరు అనుకోలేదని, నా ముందుచూపుతో గోదావరి నీళ్లు తీసుకువచ్చి ఎండాకాలంలో మత్తళ్ళు దూకేలా రూపు రేఖలు మార్చామని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గ నలుదిక్కుల నాలుగు పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. విద్యాల యాలకు రిజర్వాయర్లకు ఆలయాలకు ఖిల్లాగా సిద్దిపేట మారిందన్నారు. మాకు సమయం వస్తుందని తిరిగి మళ్లీ వెటర్నరీ కళాశాలను సిద్దిపేటకు మంజూరు చేసుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేటకు నిధులు మంజూరు చేయకపోవడంతో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ ఆగిపోయి వెక్కిరిస్తున్నాయని మండిపడ్డారు. సిద్దిపేట ప్రజలకు సేవ చేసేందుకే ఆ దేవుడు నన్ను ఆశీర్వదించాడని, మీరు ఇచ్చిన బలం, స్ఫూర్తితో సిద్దిపేట గౌరవం ప్రతిష్ట పెంచినట్లు చెప్పారు. సిద్దిపేట అభివృద్ధిని చూసేందుకు ఇతర రాష్ట్రాలు జిల్లాల నుంచి నాయకులు అధికారులు వచ్చి అభివృద్ధి పాఠాలు నేర్చుకుంటున్నారని తెలిపారు. ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థులు చదువు నిమిత్తం తన వద్దకు వస్తె వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకు ఇక్కడికి వచ్చే నాయకులను నమ్మి ప్రజలు మోసపోవద్దని చెప్పారు. సిద్దిపేటలో ప్రజలకు కాంగ్రెస్ బిజెపి నాయకులు ఇచ్చిన హామీలపై త్వరలోనే వీడియోలను విడుదల చేస్తానని తెలిపారు. సిద్దిపేట ప్రజలకు పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సిద్దిపేట ను అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుందామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమ ంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, బీఆర్ఎస్ యూత్ నాయకులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయకులు వంగ తిరుమల్ రెడ్డి కౌన్సిలర్లు ఎడ్ల అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ గందరగోళం

**ఖానాపురంలో రైతుల ఆగ్రహజ్వాలలు**

**444 కట్టలు స్టాక్‌లోకి వచ్చినా**

**బుక్ కాకపోయిన రైతులు**

**కోదాడ--అనంతగిరి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో**

**సంఘ కార్యాలయానికి తాళం...**

**అధికారులను నిలదీసిన అన్నదాతలు**





**కోదాడ, ఫిబ్రవరి 13 (నినాదం):** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో యూరియా కోసం రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు. ప్రభుత్వం రైతులు క్యూలైన్లలో నిలబడకుండా ఉండేందుకు యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానం అమలు చేస్తున్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖానాపురం ప్రాథమిక సహకార సంఘం పరిధిలోకి 444 యూరియా కట్టలు ఆన్లైన్‌లో అందుబాటులోకి వచ్చాయని అధికారులు ప్రకటించగా, గంటల పాటు మొబైల్ ఫోన్లు పట్టుకుని ఎదురుచూసిన రైతులకు ఒక్క కట్ట కూడా బుక్ కాలేదని తెలిపారు. స్టాక్ క్షణాల్లోనే పూర్తవుతుండటంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, నిర్ణీత సమయానికి కాకుండా ఆలస్యంగా యాప్‌లో స్టాక్ నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రైతులు శుక్రవారం కోదాడ--అనంతగిరి ప్రధాన రోడ్డుపై పురుగుమందు డబ్బాలతో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రాకపోకలు కొంతసేపు అంతరాయం కలిగాయి. అనంతరం ఖానాపురం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయానికి చేరుకుని వ్యవసాయ అధికారులను నిలదీశారు. ప్రతి సీజన్‌లో యూరియా కొరత పేరుతో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం వరకు సంఘ కార్యాలయానికి తాళం వేసి నిరసన కొనసాగించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపి పరిస్థితిని చల్లార్చారు. అధికారులతో మాట్లాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. రైతులు మాత్రం యూరియా సరఫరాలో పారదర్శకత పాటించాలని, యాప్ వ్యవస్థలో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## బొజ్జగూడెం తండలో పిచ్చి చెట్ల తొలగింపు...



**కోదాడ, ఫిబ్రవరి 13 (నినాదం):** బొజ్జగూడెం తండ గ్రామ పరిధిలో లంబాడీ బావి స్టేజి నుంచి గ్రామముఖ ద్వారం వరకు రహదారి పక్కన విస్తరించి పెరిగిపోయిన పిచ్చి చెట్లను తొలగించారు. ఈ చెట్ల వల్ల వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, సర్పంచ్ గుగులోత్ నీలాబాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. చెట్లు కారణంగా తరచూ ప్రమాదాలు జరిగే అవకాశముండటంతో ప్రజలు పలుమార్లు దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచ్ తెలిపారు.

## 1238 ఓట్ల మెజార్టీతో ఉమా అంజన్ గౌడ్ రికార్డు



**కోదాడ, ఫిబ్రవరి 13 (నినాదం):** కోదాడ మున్సిపాలిటీ 30వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కారంగుల ఉమా అంజన్ గౌడ్ భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు. మొత్తం 1434 ఓట్లు పోలవగా, కాంగ్రెస్ అభ్యర్థికి 1336 ఓట్లు లభించాయి. ప్రత్యర్థి టీఆర్ఎస్ అభ్యర్థికి కేవలం 98 ఓట్లు మాత్రమే రావడంతో 1238 ఓట్ల మెజార్టీతో కోదాడ పట్టణంలోనే రికార్డు సృష్టించారు. విజయానంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్వీట్ తినిపించి ఉమా అంజన్ గౌడును ప్రత్యేకంగా అభినందించారు. భారీ మెజార్టీ అందించిన వార్డు ప్రజలకు ఉమా అంజన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

# ఘనంగా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం

**బ్యాంకింగ్ సేవలు, బీమా పథకాలు,**

**సైబర్ మోసాలపై అవగాహన సదస్సు**



**నల్లబెల్లి, ఫిబ్రవరి 13 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం భారతీయ రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల మేరకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం కార్యక్రమంలో భాగంగా నల్లబెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో డీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. డీసీసీ బ్యాంకు మేనేజర్ షైక్ యాకుబ్ పాషా మాట్లాడుతూ ప్రజలు బ్యాంకింగ్ సేవలను సక్రమంగా, వినియోగించుకోవాలని సూచించారు. సేవింగ్స్ ఖాతా, కరెంట్ ఖాతా అవసరాలు, వాటి ప్రయోజనాలు, పొదుపు అలవాటు ప్రాముఖ్యతపై వివరించారు. ప్రతి కుటుంబం కొంతమేరకు ఆదాయాన్ని పొదుపు చేయడం ద్వారా భవిష్యత్తు ఆర్థిక భద్రత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై), ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన (పీఎంఎస్‌బీవై) వంటి బీమా పథకాల గురించి వివరించి, తక్కువ ప్రీమియంతో ఎక్కువ భద్రత పొందవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలలో చేరాలని సూచించారు. డిజిటల్ లావాదేవీల ప్రాముఖ్యతను వివరిస్తూ యూపీఐ, ఏటీఎం, నెట్ బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా వినియోగించే విధానాలను తెలియజేశారు. ఓటీపీలు, పిన్ నంబర్లు, బ్యాంకు ఖాతా వివరాలు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాల నుండి రక్షణ పొందేందుకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరానికి అనుగుణంగా రుణాలు తీసుకోవడం, సమయానికి చెల్లింపులు చేయడం, సరైన పెట్టుబడులు పెట్టడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. డీసీసీ బ్యాంకు అందిస్తున్న ఐవైసీ డిపాజిట్ పథకం గురించి వివరించి, ప్రస్తుతం 8.40 శాతం వడ్డీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజలకు అనుకూలంగా అనేక రకాల డిపాజిట్, రుణ, బీమా సేవలను డీసీసీ బ్యాంకు అందిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు వెంకటరమణ, రవితేజ, బట్టు సాంబయ్య, బొట్ల నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై బ్యాంకింగ్ సేవలపై అవగాహన పొందారు.

# కనివిని ఎరుగని రీతిలో తీర్పు ఇచ్చిన మరిపెడ ప్రజలు

**అత్యధిక మెజార్టీతో**

**గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థి**

**గంట్ల గౌతంరెడ్డి**



**డోర్నకల్/మరిపెడ ఫిబ్రవరి 13(నినాదం):** మరిపెడ మున్సిపాలిటీలో 12వ వార్డు ప్రజలు కనివిని ఎరుగని రీతిలో తీర్పు ఇచ్చారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన గంట్ల గౌతమ్ రెడ్డి ని భారీ మెజార్టీతో అధికార, ప్రతిపక్ష పార్టీలకు అతీతంగా ప్రజలు స్వతంత్ర అభ్యర్థికి గెలిపించారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన గంట్ల గౌతమ్ రెడ్డికి యువత భారీ ఎత్తున సపోర్ట్ చేయడంతో 12వ వార్డు ప్రజలు కూడా పార్టీలకు అతీతంగా వార్డుకు అభివృద్ధి చేసే నాయకుడు గంట్ల గౌతంరెడ్డి అనే నమ్మి మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోనే కౌన్సిలర్‌గా పోటీ చేసే గెలిచిన అభ్యర్థులలో అతి భారీ మెజార్టీతో స్వతంత్ర అభ్యర్థి గౌతం రెడ్డి గెలుపొందారు. ఆ గెలుపును యువత బైక్ ర్యాలీతో విజయోత్సవ సంబరాలు జరుపుకొని అధికార, ప్రతిపక్ష పార్టీలకు వద్దనుకొని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన గంట్ల గౌతంరెడ్డిని గెలిపించినందుకు యువత ధన్యవాదాలు తెలియజేశారు. స్వతంత్ర అభ్యర్థిగా వార్డ్ కౌన్సిలర్ గా గెలిచిన గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించిన 12 వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, వార్డ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. యువత రాజకీయంలో రావాలని నా గెలుపులో నిత్యం నాకు అండగా ఉన్న ప్రతి యొక్క యువకులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

## ప్రజా నాయకురాలికి వరించిన విజయం

**మరిపెడ 10వ వార్డులో విజయకేతనం ఎగురవేసిన బీఆర్ఎస్**



**డోర్నకల్/మరిపెడ ఫిబ్రవరి 13(నినాదం):** మరిపెడ మున్సిపాలిటీలో జరిగిన 10 వ వార్డ్ లో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి బాదావత్ బేబీ శ్రీ రవి నాయక్ విజయకేతనం ఎగురవేశారు. వార్డులోనే ప్రజలందరిని ఎంతో ఆప్యాయంగా పలకరించే వ్యక్తిగా ఎంతో పేరు పేరొందారు. దానితోపాటుగా వార్డు అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తిగా ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపించారు. గెలిచిన అనంతరం భారీగా ర్యాలీ నిర్వహించి విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ విజయోత్సవ సంబరాలలో మాజీ వార్డ్ కౌన్సిలర్ బాధవత్ హత్తిరాం నాయక్, వార్డ్ ప్రజలు, యువకులు పాల్గొన్నారు..

## 5వ వార్డ్ గడ్డ బీఆర్ఎస్ అడ్డ



**డోర్నకల్/మరిపెడ ఫిబ్రవరి 13(నినాదం):** మరిపెడ మున్సిపాలిటీలో జరిగిన సాధారణ మున్సిపల్ ఎన్నిక లో 15 వార్డులకు గాను ఎన్నికలు జరగగా 5 వార్డ్ బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి బోడ భాస్కర్ విజయకేతనం ఎగరవేశారు. వార్డులోని ఓటర్లు, యువత నిత్యం వెంటనే ఉంటూ గెలుపులో భాగస్వామ్యం అయ్యారు. విజయకేతనం ఎగరవేసిన కౌన్సెలర్ బోడ భాస్కర్ ను వార్డులోని ప్రజలు, యువత డీజే చప్పులతో ఘనంగా ర్యాలీ లో బీఆర్ఎస్ పాటలతో హోరెత్తించారు. ప్రచారంలో ఎల్లప్పుడూ వెంటనే ఉంటూ గెలుపుకై సహకరించిన బీఆర్ఎస్ నాయకులు, వార్డ్ ప్రజలకు, గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన యువతకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎల్లప్పుడు వార్డులో తిరుగుతూ ప్రజా సమస్యలను తీరుస్తాను అన్నారు.

## అభివృద్ధిపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి




**మహాదేవపూర్ ఫిబ్రవరి 13, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ పారిశుధ్యం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. శివరాత్రి నీ పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు గ్రామం పరిశుభ్రంగా కనబడాలని శుక్రవారం మండల కేంద్రం నుండి కాళేశ్వరం, కాటారం జాతీయ రహదారి కి ఇరువైపులా పారిశుద్ధ కార్యక్రమం నిర్వహించారు, ఎర్ర చెరువు వద్ద ఉన్న సిగ్రేషన్ షెడ్డులో ఎరువు తయారీ నిర్వహణ పై చర్చించారు. నిరుపయోగంగా ఉన్న పల్లె ప్రకృతి వనం సందర్శించి ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పడాల రాజమౌళి, గడ్డం స్వామి, నల్ల భూగ సమ్మయ్య, చీర్లవంచ చంద్రశేఖర్, మహమ్మద్ బిన్ అలీ, తో పాటు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్లభాష దినోత్సవం



**మహాదేవపూర్, ఫిబ్రవరి 13, (నినాదం):** భారత కోకిల దివంగత సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని ఆంగ్లభాష దినోత్సవాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఆమె రాసిన బ్యాంగిల్ సెల్లర్స్, పల్లకిన బీరర్స్ లాంటి కవిత్వంలోని పోయెట్రీని వినిపించి, నాటికలు, డ్యాన్సులు, క్విజ్ పోటీలు, స్పీచ్ లు, స్పెల్లింగ్ కాంపిటేషన్లు విద్యార్థులకు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఆంగ్ల భాష పండితులు ఆంగ్లభాష అవసరాన్ని దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఆంగ్ల భాష ఉపాధ్యాయులు అనిత, కవిత, దీపిక, సమ్మయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్, శ్రీనివాస్ రెడ్డి లు అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మడక మధు, సుధారాణి, సరితా దేవి, లీలారాణి, అజ్మత్ పాష , రజిత, ప్రసూన, రాజయ్య, దేవేందర్ రెడ్డి,, అనిల్, షాజహా, సమ్మయ్య, కిరణ్, కోటేశ్వర్, శ్రీనివాస్ తో పాటు పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటి కాంగ్రెస్ కైవసం



**నర్సంపేట, ఫిబ్రవరి13 (నినాదం) :** వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటి మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం నర్సంపేట మున్సిపాలిటీ స్థానాలు 30 కాగా కాంగ్రెస్ 21, బీఆర్ఎస్ 06, బీజెపి 01 ,సిపిఎం 01, ఇండిపెండెంట్ 01 గెలుచుకున్నారు. వార్డుల వారీగా నర్సంపేట మున్సిపాలిటీలో గెలుపొందిన కార్పోరేట్ వివరాలు ఇలా ఉన్నాయి

01.వార్డు కొత్తకొండ మేఘన (కాంగ్రెస్),
02 వార్డుకొంపల్లి వీణ (కాంగ్రెస్) ,
03 వార్డు ముత్తినేని వెంకన్న (కాంగ్రెస్),
04 వార్డు బీరం భరత్ రెడ్డి (కాంగ్రెస్),
05 వార్డు పొన్నాల మనిషా (కాంగ్రెస్),
06 వార్డు పొన్నాల నరసింహారెడ్డి (కాంగ్రెస్) ,
07వార్డు గంధం నరేందర్ (కాంగ్రెస్) ,
08వార్డు దొంగల రజిత (ఇండిపెండెంట్),
09 వార్డు రాయిడి కీర్తి రెడ్డి (బీఆర్ఎస్),
10 వార్డు హనుమకొండ శ్రీధర్ (సిపిఎం) ,
11 వార్డు చీకటి స్వరూప (కాంగ్రెస్),
12 వార్డు ఇస్లావత్ రామ గోపి (కాంగ్రెస్),
13 వార్డుభూక్య మత్రు రాథోడ్ (కాంగ్రెస్) ,
14 వార్డు బూస శిరీష (బి ఆర్ ఎస్),
15 వార్డు ఏపూరి శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెస్),
16 వార్డుబానోతు నవీన్ నాయక్ (బిఆర్ఎస్)
17 వార్డుఅయూబ్ ఖాన్ (కాంగ్రెస్),
18 వార్డు దొమ్మాటి రమ్య (బీఆర్ఎస్),
19 వార్డుఎలకంటి విజయ్ కుమార్ (కాంగ్రెస్) ,
20 వార్డు శ్రీ రామోజీ రోజా రాణి (కాంగ్రెస్),
21 వార్డు శివరాత్రి స్వామి ( బీఆర్ ఎస్ ),
22 వార్డు బాణాల ప్రసన్న (కాంగ్రెస్),
23 వార్డు వేల్పుల శ్రీలత (కాంగ్రెస్),
24 వార్డు బత్తిని రాజేందర్ (కాంగ్రెస్),
25 వార్డుపెండం శ్రీలక్ష్మి (కాంగ్రెస్) ,
26 వార్డు మండల శ్రీదేవి (బిఆర్ఎస్),
27 వార్డుములకల వినోద (కాంగ్రెస్),
28వార్డుజూలూరి రోజా రాణి (బిజెపి) ,
29.వార్డు వేముల సంధ్య గౌడ్ (కాంగ్రెస్),
30 వార్డుమాదాసి రవి (కాంగ్రెస్ ) అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. మున్సిపాలిటి చైర్మన్ ,వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ అభ్యర్థులకే అవకాశం ఉంది.

# మిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు వీరే




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13(నినాదం):** మిర్యాలగూడ మునిసిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో మొత్తం 93,020 ఓటర్లలో 72,036 మంది ఓటు వేయగా కాంగ్రెస్ 31, బిఆర్ఎస్ 14, బిజెపి, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్, స్వతంత్ర అభ్యర్థులు ఒకొక్క వార్డు గెలుచుకున్నారు. ఈ నెల 11న పోలింగ్ జరగగా శుక్రవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ గోదాముల్లో ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు వెల్లడయ్యాయి. ఒకటో వార్డు గడ్డం దీపిక బిఆర్ఎస్,
2 వార్డు గుడిసె జానకమ్మ బిఆర్ఎస్
3 వార్డు బంటు పద్మ కాంగ్రెస్,
4 వార్డు పుట్టపాక శీను ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 34 మెజారిటీ,
5 వార్డు రావూరి అరుణ బిఆర్ఎస్,
6 వార్డు ఆడోతు అశోక్ కాంగ్రెస్167 మెజారిటీ,
7 వార్డు సందేశి రజిని బిఆర్ఎస్
8 వార్డ్ ఆంగోతు చక్రపాణి కాంగ్రెస్,
9 వార్డు అవుట శ్రీనివాస్ కాంగ్రెస్
10 వార్డు తిరుమలగిరి గీత కాంగ్రెస్,
11 వార్డు మర్రి అంజిబాబు బిఆర్ఎస్,
12 వార్డు దీరావత్ స్వర్ణ కాంగ్రెస్,
13 వార్డు తిరుమలగిరి వజ్రం బిఆర్ఎస్,
14 వార్డు వడ్డేపల్లి శ్రీను బిఆర్ఎస్,
15 వార్డు ఆర్కే శ్రీజ కాంగ్రెస్ 95 మెజారిటీ
16 వార్డు జన్నపాల సునీత బిఆర్ఎస్,
17 వార్డు నూకల కవిత కాంగ్రెస్,
18 వార్డులో ఒక ఓటు మెజారిటీతో బూడిద సైదులు కాంగ్రెస్,
19 వార్డు ఎర్రమళ్ళ దినేష్ బిఆర్ఎస్ 1070 మెజారిటీ,
20 వార్డు దేశిడి శ్రీలేఖ కాంగ్రెస్,
21 వార్డు నాగరాజు బీజేపీ 350 మెజారిటీ,
22 వార్డు పద్మశెట్టి లక్ష్మి బిఆర్ఎస్,
23 వార్డు ఎండి.ఇలియాస్ బిఆర్ఎస్,
24 వార్డు తీరంశెట్టి సీత బిఆర్ఎస్,
25 వార్డు ఆడోత్ మనోజ్ కాంగ్రెస్,
26 వార్డు పొదిల నిక్షిత్ ఇండిపెండెంట్,
27 వార్డు గొట్టిముక్కుల ఝాన్సీ కాంగ్రెస్,
28 వార్డు గంగుల బిక్షం బిఆర్ఎస్,
29 వార్డు షేక్ జావీద్ కాంగ్రెస్,
30 వార్డు ఆలగడప విజయ కుమారి కాంగ్రెస్,
31 వార్డు చిలుకూరి సుధా కాంగ్రెస్,
32 వార్డు మహమ్మద్ హమీదుద్దీన్ కాంగ్రెస్,
33 వార్డు షేక్ సాహేర బేగం కాంగ్రెస్,
34 వార్డు దైద స్వప్న కాంగ్రెస్,
35 వార్డు దైద సోంసుందర్ కాంగ్రెస్,
36 వార్డు షేక్ అబ్దుల్లా కాంగ్రెస్,
37 వార్డు పెద్ది శీను బిఆర్ఎస్,
38 వార్డ్ : కోడిరెక్క భవాని కాంగ్రెస్,
39 వార్డు మహమ్మద్ అబ్దుల్ సలీం కాంగ్రెస్ 470,
40 వార్డు మిట్టపల్లి శ్రీదేవి కాంగ్రెస్,
41 వార్డు గుడిపాటి శిరీష కాంగ్రెస్ 761 మెజారిటీ,
42 వార్డు సోమగాని చంద్రకళ కాంగ్రెస్,
43 వార్డ్ మహమ్మద్ షభానాబేగం కాంగ్రెస్,
44 వార్డు మలగం రమేష్ కాంగ్రెస్ 535 మెజారిటీతో,
45 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బంటు వెంకటేశ్వర్లు 850,
46 వార్డ్ బంటు శ్రీను 406 మెజారిటీతో
47 వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి ఫారుక్ మహమ్మద్,
48 వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి పందిరి అనిత 604మెజారిటీతో గెలుపొందారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు నిర్వహించారు.

# మరిపెడ చైర్ పర్సన్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్



**డోర్నకల్/మరిపెడ ఫిబ్రవరి 13(నినాదం):** మరిపెడ మున్సిపాలిటీలో 15 వార్డులకు జరిగిన ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ 9 వార్డులను కైవాసం చేసుకోగా, ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ 5 వార్డ్ లను గెలుచుకోగా, స్వతంత్ర అభ్యర్థి ఒకరు గెలిచారు. మరిపెడ మున్సిపాలిటీ ప్రజలు అధికార పార్టీకే పట్టం కట్టారు.. డోర్నకల్ మున్సిపాలిటీని కూడా కాంగ్రెస్ కైవాసం చేసుకుంది..కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో కౌన్సిలర్ లను గెలిపించిన డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధికై పనులు చేస్తామని, ప్రజలు కాంగ్రెస్ వైపు నిలిచినందుకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తామన్నారు. మరిపెడ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయోత్స ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం!



**కోదాడ, ఫిబ్రవరి 13(నినాదం):** కోదాడ మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 35 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 27 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది..బిఆర్ఎస్ పార్టీ 3 వార్డుల్లో విజయం సాధించగా, 5 వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. వార్డుల వారీగా గెలిచిన సభ్యుల జాబితా ప్రకారం కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ రావడంతో మున్సిపాలిటీలో పాలకవర్గ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఎన్నికల ఫలితాల ప్రకటనతో పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నాయి.

**వార్డుల వారీగా పార్టీల గెలుపు..**

**కాంగ్రెస్(26)...**

వార్డు 1 -- సామినేని రజని,వార్డు 2 -- రాయపూడి కాటం రాజు,వార్డు 3 -- వంగూరి గోపీ, వార్డు 4 -- సుల్తాని సుజాత, వార్డు 6 -- నాగేంద్రమ్మ తుమ్మల, వార్డు 7 -- మాలోతు చైతన్య నాయక్, వార్డు 8 -- రామిశెట్టి ఉదయ శ్రీ,
వార్డు 11(ఏకగ్రీవం) -- దేవరపల్లి మల్లేశ్వరి, వార్డు 12 -- గుండపనేని పద్మావతి, వార్డు 13 -- మోదెం గురువమ్మ, వార్డు 14 -- కోటేశ్వరరావు కందుల,
వార్డు 15 -- ఎమామ్ షఫీ షేక్, వార్డు 16 -- ఖాజా అజాసుద్దీన్,వార్డు 17 -- యెలమండల నరసయ్య, వార్డు 19 -- కొల్లా కోటి రెడ్డి, వార్డు 21( ఏకగ్రీవం) -- కట్టెబోయిన జ్యోతి, వార్డు 22 -- కృష్ణ తునం, వార్డు 23 -- వడపల్లి రంగమ్మ, వార్డు 24 -- చలపాటి శివకృష్ణ, వార్డు 26 -- షేక్ నేహా నాజ్, వార్డు 27 -- షేక్ షాబుద్దీన్, వార్డు 28 -- తోట జ్యోతి, వార్డు 30 -- కారింగుల ఉమ, వార్డు 31 (ఏకగ్రీవం) -- యెర్నేని కుసుమ కుమారి, వార్డు 32 -- పాశం శ్రీనివాసరావు, వార్డు 33 -- పగిడిపల్లి ఈసుపాదం, వార్డు 35 -- పార సత్యవతి,

**బీఆర్ఎస్ పార్టీ (3)**

వార్డు 5 -- కందుల చంద్రశేఖర్,వార్డు 9 -- చీమా నరేష్ బాబు,వార్డు 10 -- మామిడి రామారావు

**స్వతంత్రులు (5)**

,వార్డు 18 -- కర్రి సుబ్బారావు,వార్డు 20 -- జిల్లపల్లి నాగేశ్వరరావు,వార్డు 25 -- సయీద్ తబస్సుం,వార్డు 29 -- పండిబోటి స్వప్న, వార్డు 34 -- గంధం బాలేంద్ర పాండు లు గెలుపొందారు.

# కోదాడలో కాంగ్రెస్‌కు ఘనవిజయం...

## ఓటుతో ప్రతిపక్షాలకు సమాధానం



**కోదాడ, ఫిబ్రవరి 12 ( నినాదం):** కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన తీర్పు ఇచ్చారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. శుక్రవారం ఆయన మాట్లాడుతూ...అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతుగా అభ్యర్థులను ఘనవిజయం దిశగా నిలబెట్టారు. ప్రతిపక్షాల విమర్శలను పక్కనబెట్టి ప్రజలు తమ ఓటుతోనే సమాధానం ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వం, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.

# అభివృద్ధికే పట్టం కట్టిన ప్రజలు

**-సుల్తానాబాద్ మున్సిపల్ పీఠం హస్త గతం**

**-కాంగ్రెస్ 12. బిజెపి 01, బి. ఆర్.ఎస్ 01, ఫార్వర్డ్ బ్లాక్ 01**





**సుల్తానాబాద్, ఫిబ్రవరి 13 (నినాదం):** సుల్తానాబాద్ పట్టణ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించి, మున్సి పల్ పీఠం కైవసం చేసుకుంది. 1వ వార్డు ఈర్ల స్వ రూప శేఖర్, 2వ వార్డు గాజుల రాజమల్లు,3వ వా ర్డు కందునూరి సమత కుమార్ , నాలుగో వార్డ్ బి రుదు రాధాకృష్ణ, ఐదవ వార్డు గరిగే శోభ రాణి శ్రీ నివాస్, ఆరవ వార్డు బాకం సాయికిరణ్, ఏడవ వార్డు ఊట్ల వరప్రదీప్, ఎనిమిదవ వార్డు చింతల రాజు, 9వ వార్డు తోర్రికొండ ప్రభాకర్,10వ వార్డు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, 11వ వార్డు క ల్వల శంకరమ్మ(టిఆర్ఎస్), 12వ వార్డు అమీరి శెట్టి శ్రావణి రాకేష్,13వ వార్డు సిద్ధ తిరుపతి (కాం గ్రెస్), 14వ వార్డు వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ (కాంగ్రెస్), 15వ వార్డు గాదాసు మంజుల రవి (కాంగ్రెస్) లు గెలుపొందారు. సుల్తానాబాద్ ము న్సిపాలిటీ 15 వార్డులో గాను12 మంది కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. కౌంటింగ్ కేంద్రాలను డిసిపి రామ్ రెడ్డి, ఏసీబీ గజ్జి కృష్ణ సందర్శించారు. సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

# మంథనిలో కాంగ్రెస్ ప్రభంజనం

**-మున్సిపల్ పీఠం కైవసం**



**మంథని టౌన్ ఫిబ్రవరి 13 (నినాదం) :**
పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసుకుని మంథని మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మంథని మున్సిపాలిటీలో మొత్తం 13 వార్డులకు గాను 11వార్డులను దక్కించుకోవడంతో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలం చేకూరింది. కౌంటింగ్ ప్రారంభమైన తొలి గంట నుండి మంథని మున్సిపాలిటీలో పలు వార్డులలో హస్తం పార్టీ స్పష్టమైన ఆదిత్యాన్ని కనపర్చి ఏకపక్ష విజయాన్ని నమోదు చేసుకుంది. మొత్తం 13 వార్డులకు గాను 11 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ కేవలం ఒకే ఒక స్థానంతో సరిపెట్టుకోగా స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నారు. నాటినుండి ఇక్కడ బలంగా ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఓటర్లు పట్టం కట్టారని అందుకే ఈ స్థాయి మెజార్టీ వచ్చిందని పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**-భారీ ఎత్తున**

**విజయోత్సవ ర్యాలీ**



ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ కేవలం ఒకే ఒక వార్డుకి పరిమితం కాగా స్వతంత్ర అభ్యర్థి ఒక వార్డులో గెలుపొందారు. ఈ భారీ విజయం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నాయకత్వానికి మంథని ఓటర్లు వేసిన ముద్ర అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. గెలిచిన అభ్యర్థు లు, కార్యకర్తలు మంథని పట్టణంలో భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తూ సంబరాల్లో మునిగి పోయారు.

# కాగజ్‌నగర్ మున్సిపల్ పీఠంపై ఉత్కంఠ

కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో హంగ్ కింగ్ మేకర్లుగా స్వతంత్రులు

యువతకు పట్టం

సీనియర్లకు షాక్

కాగజ్‌నగర్‌లో కొత్త గాలి!

బీఆర్ఎస్‌కు హోరో కాంగ్రెస్ జోరు కమలం హుషారు

-ఎవరో ఆ చైర్మన్

మున్సిపల్ పోరులో నూతన శకం26 వార్డుల్లో గెలిచిన యువ కిశోరాలు




**కాగజ్ నగర్ ఫిబ్రవరి 13 నినాదం:** కాగజ్‌నగర్ మున్సిపల్ పోరు మలుపు తిరిగిన రాజకీయం కాగజ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు పట్టణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేపాయి. మొదటి రౌండ్ ఫలితాల అనంతరం ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో మున్సిపాలిటీలో హంగ్ పరిస్థితులు నెలకొన్నాయి. 30 వార్డులున్న ఈ మున్సిపాలిటీలో చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ (16) ఏ ఒక్క పార్టీకీ అందలేదు.పార్టీల వారీగా ఫలితాల సరళిప్రస్తుత లెక్కల ప్రకారం బీఆర్ఎస్ 11 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించగా, కాంగ్రెస్ 9 స్థానాలతో గట్టి పోటీని ఇచ్చింది. బీజేపీ 5 స్థానాలను గెలుచుకుని తన బలాన్ని చాటుకోగా,నలుగురు స్వతంత్రులు మరియు ఒక ఎంఐఎం అభ్యర్థి విజయం సాధించారు. ఈసారి ఎన్నికల్లో కాగజ్‌నగర్ ఓటర్లు మార్పు కోరుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అనుభవజ్ఞులైన నలుగురు పాత సీనియర్ కౌన్సిలర్లు మాత్రమే తమ సీట్లను నిలబెట్టుకోగా, ఏకంగా 26 వార్డుల్లో యువత మరియు నూతన ముఖాలు విజయం సాధించడం విశేషం. ఈ యువ కౌన్సిలర్ల రాకతో మున్సిపల్ కౌన్సిల్‌లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది, అయితే చైర్మన్ ఎన్నిక విషయంలో మాత్రం వీరంతా ఎటువైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది. చైర్మన్ పీఠం ఎవరిదిమెజారిటీకి దూరంగా ఉన్న ప్రధాన పార్టీలు ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థుల మద్దతు కోసం పావులు కదుపుతున్నాయి. 11 సీట్లు ఉన్న బీఆర్ఎస్ ఐదుగురు ఇతర సభ్యు ల (స్వతంత్రులు ) ఎంఐఎం మద్దతు పొందితేనే గెలుపు గుర్రం ఎక్కుతుంది మరోవైపు కాంగ్రెస్ సైతం వ్యూహాలకు పదును పెడుతోంది. కింగ్ మేకర్లుగా మా రిన నలుగురు స్వతంత్రులు ఎటువైపు వెళ్తారనే దానిపైనే కాగజ్‌నగర్ మున్సి పల్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. దీంతో పట్టణమంతా ఇప్పుడు ఒకే చర్చ కాగజ్‌నగర్ చైర్మన్ కిరీటం ఎవరిది అనే దానిలో ప్రధాన పార్టీలు పలువురు ఇండిపెండెంట్ క్యాండెట్లను సంప్రదింపులు జరుగుతున్నట్టు సమాచారం ఎవరిని నిలబెట్టుకుంటారో ఎవరు పడగొట్టుకుంటారో అనేది వేచి చూడాల్సి ఉంది.

# రెండేళ్ల ప్రజా పాలనకు ప్రజల ఆమోద ముద్ర

ప్రజా ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని టౌన్ ఫిబ్రవరి 13 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనకు ప్రజల ఆమోద ముద్ర అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ గెలుపు మాత్రమే కాదని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ఉన్న తిరుగులేని విశ్వాసానికి నిదర్శనమని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. తమ స్వార్ధ రాజకీయాల కోసం తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీయడమే అజెండాగా పెట్టుకున్న శక్తులకు ఈ ప్రజా తీర్పు ఓ చెంప దెబ్బ అని వాఖ్యానించారు. ఓ వైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూనే.... మరోవైపు అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల చెంతకు చేర్చాలన్న మా ప్రభుత్వ సంకల్పానికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ఈ గెలుపు ప్రభుత్వంపై బాధ్యతను మరింత పెంచిందని, ఈ స్ఫూర్తితో తెలంగాణను అన్ని రంగాల్లోనూ ఇతర రాష్ట్రాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేసి తీరుతామన్నారు. అబద్ధపు ప్రచారాలను నమ్మకుండా, అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలకు.... ఈ ఎన్నికల్లో విజయం కోసం ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మార్గ నిర్దేశనంలో, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

# సరిలేరు... కాంగ్రెస్ కెవ్వరు

**కార్పొరేషన్ కాంగ్రెస్ హస్తగతం**



**మంచిర్యాల, ఫిబ్రవరి 13 (నినాదం):** మచిర్యాల కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ దుమ్ముదేపింది. మెజారిటీ సభ్యుల విజయంతో కార్పొరేషన్ ను హస్తగతం చేసుకుంది. మొత్తం 60 డివిజన్లు ఉండగా కాంగ్రెస్ పార్టీ 44 డివిజన్లలో విజయం సాధించింది. బారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలుపొందడంతో కార్యకర్తలు అభిమానులు మంచిర్యాలలో సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ 44, బీజేపీ 5, బీఆర్ఎస్ 8, ఏఐఎఫ్ బీ 2, జనసేన 1 స్థానాల్లో గెలుపొందారు. మంచిర్యాల కార్పొరేషన్ అవతరించిన తర్వాత తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. కాంగ్రెస్, బీజేపీ, బీ ఆర్ ఎస్ పార్టీలతో పాటు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్( సింహం), ఆఫ్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మంచిర్యాల కార్పొరేషన్ ఓట్ల లెక్కింపును ఐజ ఇంజనీరింగ్ కళాశాలలో లెక్కించారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టంగా భద్రత చేపట్టారు. లిబోణీ కొట్టిన ఏఐఎఫ్ బీ, జనసేన.. మంచి ర్యాల కార్పొరేషన్ లో ఏఐఎఫ్ బీ(సింహం), జనసేన పార్టీలు బోణీ కొట్టాయి. ఏఐఎఫ్ బీ 02, జనసేన 01 స్థానం కైవసం చేసుకున్నారు. దీంతో తెలంగాణలో తమ ఉనికిని చాటుకున్నారు. ఈ విజయంతో పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం కనిపిస్తుంది. దీంతో రెండు పార్టీలలో ఒక ముఖ్యమైన మైలురాయిగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

**సీపీఐ కి తప్పని ఓటమి..**
సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా 6వ డివిజన్ లో సిపిఐ అభ్యర్థిని కార్పొరేటర్ గా నియమించారు. జత కట్టిన సిపిఐ పార్టీకి ఓటమి తప్పలేదు.

**16న మేయర్, డిప్యూటీ మే యర్ ఎన్నిక ....**
16న మంచిర్యాల కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది. ఎన్నికల్లో గెలుపొందిన కార్పొరేటర్లు మాత్రమే మేయర్ పదవికి పోటీ చేయడానికి అర్హులు. ఇది రహస్య ఓటింగ్ కాదు. చేతులు ఎత్తడం ద్వారా ఎన్నిక జరగనుంది. ఒకే అభ్యర్థి ఉంటే ఏకగ్రీవంగా ఎన్నుకుంటారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 13.( నినాదం):**
జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాషా అభినవ్ తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి మొత్తం ప్రక్రియను సాఫీగా పూర్తి చేశారని కలెక్టర్ అభినందించారు. వివిధ శాఖల అధికారులు సమన్వ యంతో వ్యవహరించడం వలన కౌంటింగ్ విజయవంతమైందని వెల్లడించారు. ఈ సందర్భంగా కౌంటింగ్‌లో పాల్గొన్న సిబ్బంది, భద్రతా సిబ్బంది, సంబంధిత అధికారులందరికీ కలెక్టర్ ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




**ధర్మపురి ప్రతినిధి, జనవరి 25 ( నినాదం ):**
అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ధర్మపురి తహసీల్దార్ ఎ. శ్రీనివాస్ అన్నారు.16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మపురి మండల కేంద్రంలో ఆదివారం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి కమలాపూర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమనీ, ప్రతి అర్హుడూ బాధ్యతగా ఓటు వినియోగించుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ఆకర్షణీయ ముగ్గులు వేశారు. అర్హత కలిగిన యువతను ఓటరు జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ తిరుపతి, మండల గిర్దావర్ భాస్కర్ రావు, సీనియర్ అసిస్టెంట్ అనిల్, కార్యాలయ సిబ్బంది, గ్రామ పాలనా అధికారులు, బూత్ లెవల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 13(నినాదం):** ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి పడి గీత కా ర్మికునికి తీవ్ర గాయాలు అయినా సంఘటన సు ల్తానాబాద్ మండలం రేగడి మద్ది కుంట గ్రామం లో చోటుచేసుకుంది. గీత కార్మికుడు పొన్నం సూ ర్య నారాయణ గౌడ్ రోజువారి మాదిరిగానే వృత్తి లో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవ శాత్తు కాలుజారి కింద పడడంతో తీవ్ర గాయాల య్యాయి. అతడిని మెరుగైన వైద్యం కోసం కరీం నగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గాయప డిన సూర్యనారాయణ గౌడ్ కి ప్రభుత్వ ఎక్స్గ్రేషియా అందించి ఆదుకోవాలని పెద్దపల్లి జిల్లా మో కుదెబ్బ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

# చెన్నూరు మున్సిపల్ కాంగ్రెస్ కైవసం



**చెన్నూర్ ఫిబ్రవరి 13 (నినాదం) :**
చెన్నూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపాలిటీలో నీ 18 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 11 కైవసం చేసుకోగా మిగిలిన ఏడు వార్డుల్లో ఒకటి స్వతంత్ర అభ్యర్థి నాలుగు బిఆర్ఎస్ అభ్యర్థులు రెండు బిజెపి అభ్యర్థులు గెలిచారు చెన్నూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరిస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడంపై మంత్రి వివేక్ హర్షం వ్యక్తం చేశారు రానున్న రోజులలో కాంగ్రెస్ చెన్నూరు మున్సిపాలిటీలో అభివృద్ధి ప్రదంలో ముందు ఉంటుందా మంత్రి తెలిపారు కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన అనంతరం కాంగ్రెస్ శ్రేణులు మంత్రి కార్యాలయం ముందు సంబరాలు చేసుకున్నారు చెన్నూర్ మున్సిపాలిటీలో అత్యధిక మెజారిటీతో 12వ వార్డు నజ్మా అమీర్ మాజీ మున్సిపాల్ కో ఆప్షన్ నెంబర్ కోడలు గెలవడం పట్టణంలో చర్చ నీ అంశమైంది అయింది...

# పురఫలితాల్లో పై చేయి

-రామగుండం కార్పొరేషన్‌లో అధికార హవా... -ఉత్కంఠగా లెక్కింపు కాంగ్రెస్ కు మెజారిటీ స్థానాలు




**రామగుండం, ఫిబ్రవరి 13 (నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం ఉత్కం ఠభరిత వాతావర ణంలో వెలువడ్డా యి. ఉదయం నుంచే కౌంటింగ్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, మద్దతుదారులు ఆసక్తిగా ఫలితాల కోసం ఎదురుచూశారు. ప్రతి రౌండ్ ఫలితంతో పరిస్థితి మారుతూ, చివరకు కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించింది. మొత్తం 60 డివిజన్లు కలిగిన రామగుండం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లను గెలుచుకుని అఖండ విజయాన్ని నమోదు చేసింది. బీఆర్ఎస్ పార్టీ 13 స్థానాలతో రెండో స్థానంలో నిలిచింది. ఏఐఎఫ్‌బీ 6 డివిజ న్లలో గెలుపొందగా, బీజేపీ, సీపీ ఐ, స్వతంత్రులు ఒక్కో డివిజన్ చొప్పున విజయం సాధించారు. ఫలితాల ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లి విరిశాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో కార్యకర్తలు పటాకు లు పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. మరోవైపు ఇతర పార్టీల నేతలు ఫలితాలను విశ్లేషిస్తూ భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారించారు. ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతు తెలిపారని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. నగర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని గెలిచిన అభ్యర్థులు వెల్లడించారు. కార్పొరేషన్ ఎన్నికలు ఈసారి రాజకీయంగా ప్రత్యేకత సంతరించుకోగా తుది ఫలితాలు నగర రాజకీయ దిశను స్పష్టంగా నిర్ధేశించాయి.

## గెలుపొందిన వారి వివరాలు

1)వ డివిజన్ - మడిపెల్లి విజయ( కాంగ్రెస్ పార్టీ) ఏకగ్రీవం.
2)వ డివిజన్ - వెంగల బాపు ( కాంగ్రెస్ పార్టీ)
3)వ డివిజన్ - వడ్లూరి రవి(ఏఐఎఫ్ బి)
4)వ డివిజన్ - కంకణాల మౌనిక( కాంగ్రెస్ పార్టీ)
5)వ డివిజన్ - మాటూరి సత్యప్రసాద్( కాంగ్రెస్ పార్టీ).
6)వ డివిజన్ - అవుల శ్యామమణి (బీఆర్ఎస్)
7)వ డివిజన్ - వేగోలపు రమాదేవి- (కాంగ్రెస్ పార్టీ)
8)వ డివిజన్ - పుష్పలత(ఏఐ ఎఫ్ బి)
9)వ డివిజన్ - తాళ్లపల్లి యుగేందర్, (కాంగ్రెస్ పార్టీ)
10)వ డివిజన్ - అడ్డాల గట్టయ్య(బీఆర్ఎస్).
11)వ డివిజన్ - కారెంగుల రమ్య(ఏ ఐ ఎఫ్ బి).
12)వ డివిజన్ - షేక్ బాబుమీయా(కాంగ్రెస్ పార్టీ)
13)వ డివిజన్ - చుక్కల లావణ్య ( కాంగ్రెస్ పార్టీ).
14)వ డివిజన్ - బాదావత్ శంకర్ నాయక్(కాంగ్రెస్ పార్టీ)
15)వ డివిజన్ - బుర్ర శశికళ ( బీఆర్ఎస్).
16)వ డివిజన్ - మందల రమ ( బీఆర్ఎస్).
17(వ డివిజన్ - అనుము స్వరూప ( కాంగ్రెస్ పార్టీ).
18)వ డివిజన్ - దేవనపల్లి చక్రపాణి ( కాంగ్రెస్ పార్టీ)
19)వ డివిజన్ - మారెల్లి సుశీల ( కాంగ్రెస్ పార్టీ).
20)వ డివిజన్ - తాళ్ల చిన్న రాజయ్య (బీఆర్ఎస్)
21)వ డివిజన్ - కందుల స్వరూప ( కాంగ్రెస్ పార్టీ)
22)వ డివిజన్ - కన్నూరి భాగ్య లక్ష్మి (కాంగ్రెస్ పార్టీ).
23)వ డివిజన్ - బెంద్రం సునీత (కాంగ్రెస్ పార్టీ)
24)వ డివిజన్ - కొలని కవిత ( కాంగ్రెస్ పార్టీ).
25)వ డివిజన్ - సిరిశెట్టి సతీష్ ( కాంగ్రెస్ పార్టీ).
26)వ డివిజన్ - బాదావత్ నర్సమ్మ(బీఆర్ఎస్).
27)వ డివిజన్ - అయేషాఖానం(స్వతంత్ర)
28)వ డివిజన్ - దారంగుల కుమార్ (బీఆర్ఎస్)
29)వ డివిజన్ - నిమ్మరాజుల రజని(బీఆర్ఎస్)
30)వ డివిజన్ - ఇసంపల్లి అంజయ్య(కాంగ్రెస్ పార్టీ).
31)వ డివిజన్ - షాహేదా ( కాంగ్రెస్ పార్టీ).
32)వ డివిజన్ - తోట మమత(బిజెపి)
33)వ డివిజన్ - మేరుగు భూలక్ష్మి( కాంగ్రెస్ పార్టీ).
34)వ డివిజన్ - స్వప్న ప్రియ ( కాంగ్రెస్ పార్టీ).
35)వ డివిజన్ - జంగపల్లి రమాదేవి ( కాంగ్రెస్ పార్టీ).
36)వ డివిజన్ - కలువల పద్మావతి (కాంగ్రెస్ పార్టీ).
37)వ డివిజన్ - ఫజల్ (కాంగ్రెస్ పార్టీ)
38)వ డివిజన్ - నెలకంటి రాము(కాంగ్రెస్ పార్టీ)
39)వ డివిజన్ - తిప్పారపు మానస- (కాంగ్రెస్ పార్టీ).
40)వ డివిజన్ - కంజాపురం జయప్రద (బీఆర్ఎస్).
41)వ డివిజన్ - మార్కపురి సూర్య (సీపీఐ).
42)వ డివిజన్ - పాతపెల్లి కావ్య(కాంగ్రెస్ పార్టీ)
43)వ డివిజన్ - దొంత శ్రీనివాస్ ( కాంగ్రెస్ పార్టీ).
44)వ డివిజన్ - కాశ్రావుల దాడి రాజు(ఏ ఐ ఎఫ్ బి )
45)వ డివిజన్ - కౌంటం సతీష్ ( కాంగ్రెస్ పార్టీ).
46)వ డివిజన్ - మహంకాళి స్వామి(కాంగ్రెస్ పార్టీ)
47)వ డివిజన్ - దాసరి సాంబమూర్తి ( కాంగ్రెస్ పార్టీ).
48)వ డివిజన్ - రేణికుంట్ల నిర్మల- తిరుపతి( కాంగ్రెస్ పార్టీ)
49)వ డివిజన్ - సాగి సంతోష్ కుమార్( కాంగ్రెస్ పార్టీ)
50)వ డివిజన్ - ధూళికట్ట సతీష్(కాంగ్రెస్ పార్టీ).
51)వ డివిజన్ - అకారపు రేఖ ( బీఆర్ఎస్)
52)వ డివిజన్ - చిదురాల నాగరాజు ( ఏ ఐ ఎఫ్ బి)
53)వ డివిజన్ - గట్ల రమేష్ (కాంగ్రెస్ పార్టీ)
54)వ డివిజన్ - ముస్తఫా (కాంగ్రెస్ పార్టీ)
55)వ డివిజన్ - కర్క పద్మజ( బీఆర్ఎస్).
56)వ డివిజన్ - కొమ్మ స్వప్న ( కాంగ్రెస్ పార్టీ)
57)వ డివిజన్ - పాతపెల్లి ఎల్లయ్య( కాంగ్రెస్ పార్టీ)
58)వ డివిజన్ - మేకల సమ్మయ్య( బీఆర్ఎస్).
59)వ డివిజన్ - బాలసాని తిరుపతి గౌడ్ (ఏ ఐ ఎఫ్ బి)
60)వ డివిజన్- మేకల శారద.

# అప్పల వంశం నుంచి నాలుగో తరం చైర్‌పర్సన్‌గా అప్పల కావ్య



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 13.(నినాదం):**
నిర్మల్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడటంతో పట్టణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది. మొత్తం 42 వార్డులకు జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 25 స్థానాలను కైవసం చేసుకుని స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించగా, భారతీయ జనతా పార్టీ 14 స్థానాలతో రెండో స్థానంలో నిలిచింది. ఎంఐఎం పార్టీ 2 వార్డులను, బిఆర్ఎస్ పార్టీ కేవలం ఒక వార్డును మాత్రమే దక్కించుకున్నాయి.కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలతో నిర్మల్ పురపీఠంపై జయకేతనం ఎగురవేసింది. ఈ విజయంతో నిర్మల్ మున్సిపాలిటీపై అప్పల వంశం మరోసారి తన పట్టును నిరూపించుకుంది. అప్పల కుటుంబం నుండి నాలుగో తరం వ్యక్తి మున్సిపల్ చైర్మన్ పదవిని చేపట్టబోతుండటం ఇక్కడ విశేషం. చైర్మన్ అభ్యర్థిగా 36వ వార్డు నుండి విజయం సాధించిన అప్పల కావ్య పేరును పార్టీ ఇప్పటికే ఖరారు చేసింది. ఆమె భర్త అప్పల గణేష్ చక్రవర్తి కూడా 37వ వార్డు నుండి కౌన్సిలర్‌గా గెలుపొందారు. మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ తన కౌన్సిలర్లు చేజారకుండా ఇప్పటికే వారిని క్యాంపుకు తరలించింది. క్యాంపులో ఉన్న కౌన్సిలర్లు అందరూ ఈ నెల 16వ తేదీన తిరిగి నిర్మల్‌కు చేరుకోనున్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయి మెజారిటీ ఉండటంతో, 16వ తేదీన అప్పల కావ్య చైర్మన్ పదవిని చేపట్టడం కేవలం లాంఛనమే కానుంది. వార్డుల వారీగా గెలిచిన కౌన్సిలర్ల వివరాలు:ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున కత్తి నరేందర్ (వార్డు 1), పెండెమ్ శ్రీనివాస్ (4), గుంజాల లక్ష్మి (5), సలేహా తబస్సుం (7), బిక్కురి సుమలత (12), అన్వారి బేగం (17), చనిగారపు నరేష్ కుమార్ (18), రఫీ యుద్దీన్ (20), షబానా (21), మహమ్మద్ ఇమ్రాన్ ఉల్లా (22), రుకియా ఫిరోస్ (23), లక్కకుల హరీష్ (25), ఆకుల విజయలక్ష్మి (26), అయేషా కౌసర్ (27), గేపు గోపీనాథ్ (28), సముందర్ పల్లి రాజ (30), మొహమ్మద్ హసన్ముద్దీన్ (32), నుజ హత్ పర్వీన్ (35), అప్పల కావ్య (36), అప్పల గణేష్ చక్రవర్తి (37), నాందేడపు అన్నపూర్ణ (38), తౌహీద్ ఉద్దీన్ (39), అడప విజయలక్ష్మి (40), మహమ్మద్ జాక్ హోద్దీన్ (42) విజయం సాధించారు. బిజెపి నుండి సాదం స్వప్న (2), శ్రీరామోజు నరేష్ (3), కూన శశాంక్ కుమార్ (6), వినిషా లక్ష్మి (10), రేంజర్ల హేమలత (11), ధర్మాజీ గారి రమ్య (13), ఒడ్నాల రాజు (14), సూరజ్ నాయక్ (15), రావులవార్ విఠలేశ్వర్ (16), అయిన విజయలక్ష్మి (19), ఒడిసిల లక్ష్మి (24), జింక సురేందర్ (31), ఖుమ్మం సురేందర్ (33), గంజి విజయ్ (34) గెలుపొందారు. ఎంఐఎం నుండి నజియా తరాన్నుం (29), రహత్ ఫాతిమా (41) గెలవగా, బిఆర్ఎస్ నుండి శ్రీకాంత్ యాదవ్ (9) విజయం సాధించారు. నిర్మల్ రాజకీయ చరిత్రను పరిశీలిస్తే అప్పల కుటుంబానికి దశాబ్దాల కాలంగా ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉంది. గతంలో ఇదే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మున్సిపల్ చైర్మన్లుగా పనిచేసి పట్టణ అభివృద్ధిలో తమదైన ముద్ర వేశారు. ఇప్పుడు నాలుగో తరం ప్రతినిధిగా అప్పల కావ్య బాధ్యతలు చేపట్టనుండటంతో, వారి వారసత్వం కొనసాగడమే కాకుండా యువ నాయకత్వంతో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు.

# పోరాట చరిత... నిమ్మరాజులే విజేత



## 29 వ డివిజన్లో రజనిరవి ఘన విజయం

## త్యాగాల కుటుంబానికి జై కొట్టిన జనం

**రామగుండం ఫిబ్రవరి 13 (నినాదం) :** ప్రజల కోసం పోరాడే వారిని తరం మారినా జనం మర్చిపోరని,సందర్భానుసారం బాసటగా నిలుస్తారని రుజువైంది. శుక్రవారం వెలుడిన పురపోరు ఫలితాల్లో పోరాట కుటుంబీకులైన రామగుండం నగర 29 వ డివిజను అభ్యర్థి నిమ్మరాజుల రజనిరవికే ప్రజలు జైకొట్టారు. కాగా రజిని రవి విజయ కేవలం ఎన్నికల విజయమేకాదు. వెనకాల ఓసుదీర్ఘ పోరాట గాథే దాగి ఉంది. అది 1980లో ప్రారంభమైన ఉద్యమ బాట.ఆ దశకంలో లింగాపూర్ గ్రామంలో దోపిడీ వర్గాలకు, కుల అహంకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖ నాయకుల్లో నిమ్మరాజుల కొమురయ్య ఒకరు. ఆయన సిపిఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ (ప్రజాపంథ) నాయకుడిగా, బొజ్జ బిక్షమయ్య, పెంద్యాల నారాయణ, కోడిపుంజుల నారాయణ (కె ఆర్)ల నాయకత్వంలో భూ పోరాటాలకు శ్రీకారం చుట్టారు.గ్రామంలోని దొరల పట్టు భూములను స్వాధీనం చేసి, నిరుపేదలకు సుమారు 5 ఎకరాల భూమిని పంచిపెట్టడం ఆయన ఉద్యమ జీవితం లో అత్యంత ప్రాధాన్యమైన ఘట్టంగా నిలిచింది. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి నిస్వార్థ నాయకుడిగా గుర్తింపు పొందారు.

### నాటి ఓటమికి నేడు సమాధానం...

1995 లో లింగాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో నిమ్మరాజుల కొమురయ్య అతి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. ఆ సమయంలో కుల అహంకారాలు, పెత్తందారుల ప్రభావం రాజకీయంగా స్పష్టంగా కనిపించింది.అయితే, కాలం మారింది, పరిస్థితులు మారాయి... కానీ పోరాట స్పూర్తి మాత్రం నిలిచింది. 2026 లో అదే గ్రామ ప్రజలు, అదే ప్రాంత ప్రజలు నిమ్మరాజుల కుటుంబ సభ్యురాలు నిమ్మరాజుల రజిని రవిని 29 వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలిపించడం ద్వారా గతానికి సమాధానం చెప్పారు. "ఏ పోరాటం వృధా కాదు" ప్రజల తీర్పే నిదర్శనం,ఈ విజయం కేవలం రాజకీయ గెలుపు కాదు. ఇది ఒక సిద్ధాంతానికి, ఒక కుటుంబం చేసిన త్యాగాలకు, ఒక తరం పోరాటానికి ప్రజలు ఇచ్చిన గౌరవంగా నిలిచింది.

### ఏ పోరాటం వృధా కాదు...

### గెలుపొందిన రజనిరవి

పోరాటాన్ని ఎవరూ మర్చిపోరనేదానికి లింగాపూర్ గ్రామ ప్రజల తీర్పే నిదర్శనమని,తమను ఆశీర్వదించిన లింగాపూర్ ప్రజలకు,29 వ డివిజను ఓటర్లకు పేరుపేరునా నిమ్మ రాజుల కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.గత అన్యాయాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఇచ్చిన ఈ "రిటర్న్ గిఫ్ట్" రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచిపోతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి సూగూరు మురళి సాగర్ విజయం



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం) :** వనపర్తి పట్టణంలోని గాంధీనగర్ 19 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సూగూరు మురళి సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎల్ఐసి కృష్ణ యాదవ్ పై ఘన విజయం సాధించారు. మున్సిపల్ ఎన్నికల్లో 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ తరపున సూగూరు మురళి సాగర్ పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎల్ఐసి కృష్ణ యాదవ్ పోటీపడ్డారు. గత మున్సిపల్ ఎన్నికల్లో సూగురు మురళి సాగర్ బీఆర్ఎస్ తరపున పోటీ చేసి ఓడిపోయారు. వచ్చేసారి ఎలాగైనా కౌన్సిలర్ గా గెలుపొందాలనే పట్టుదలతో అప్పటి నుండి వార్డులో పలు అభివృద్ధి పనులు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తూ వారికి దగ్గరయ్యారు. గతంలో ఓడిపోయిన నేపథ్యంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూగూరు మురళీ సాగర్ కు బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీకి నిలిపారు. శుక్రవారం జరిగిన ఫలితాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సూగూరు మురళీ సాగర్ కు 562 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ఎల్ఐసి కృష్ణ యాదవ్ కు 333 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి సూగూరు మురళి సాగర్ 229 ఓట్ల మెజారిటీతో ఆయన ఘన విజయం సాధించారు. ఆయన గెలుపుతో వార్డులో కార్యకర్తలు, ప్రజలు బాణాసంచా కాల్చుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్లు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# జగిత్యాల పురపోరులో జీవన్ రెడ్డి హవా..!

14 బీఫార్ములు.. 8 మంది గెలుపు

25 మంది ఇండిపెండెంట్లలోనూ 12 మంది.

సింగిల్ హ్యాండ్ తో మ్యాజిక్ ఫిగర్‌కు దగ్గరగా




**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13 (నినాదం):** జగిత్యాల మున్సిపాలిటీలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి అభ్యర్థుల హవా కొనసాగింది. ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గీసిన వ్యూహం అట్టర్ ఫెయిల్ అయింది. అధిష్టానం నుంచి 50 బి ఫార్ములు తీసుకొచ్చి 36మంది బిఆర్ఎస్ అభ్యర్థులకు కాంగ్రెస్ కండువా వేసి పంచిపెట్టారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డికి 14 బి ఫామ్ లు అప్పగించగా, ఇందులో జీవన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థులు 9 మంది గెలుపొందారు. 25 మంది ఒరిజినల్ కాంగ్రెస్ అభ్యర్థులను ఇండిపెండెంట్ లుగా బరిలో దించారు. 12 మందిని గెలుపొందారు.. పదేళ్లు బి ఆర్ఎస్ కండువా వేసుకొని కౌన్సిలర్ పదవిల వారికి రాత్రికి రాత్రి కండువా మార్చి కాంగ్రెస్ అభ్యర్థులుగా ప్రకటించి బరిలోకి దించారు. ఇది గమనించిన జగిత్యాల మున్సిపల్ ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన బలం, మంది మార్బలం, బి ఆర్ ఎస్ క్యాడరు, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి ప్రచారం చేసినా హస్తం గుర్తు మీద మ్యాజిక్ ఫిగర్ ను గెలిపించుకోలేకపోయారని విమర్శలున్నాయి. . సీఎం రేవంత్ రెడ్డికి ఏం చెప్పి నమ్మించారో అర్థం కాని పరిస్థితి.అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎమ్మెల్యే ఇష్టానుసారంగా చేస్తున్న రాజకీయ చదరంగంలో కాంగ్రెస్ పార్టీ అవస్థలు పడింది. రాయికల్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యేకు అత్యంత విశ్వాసమైన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అప్పటి బి ఆర్ ఎస్ నాయకుడు అర్జెంటుగా కాంగ్రెస్ లోకి మారి కాంగ్రెస్ బి ఫామ్ మీద పోటీ చేస్తే డిపాజిట్ కోల్పోయిన దుస్థితి నెలకొంది. జగిత్యాల నియోజకవర్గంలో గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కి చెందిన అభ్యర్థులు డిపాజిట్ కోల్పోయిన దాఖలాలు లేవు. జెండా మోసిన కార్యకర్తల కోసం పార్టీని కాపాడుకునే క్రమంలో నిజమైన కార్యకర్తలను 25 మంది అభ్యర్థులను బరిలో దించి సానుభూతితో 12 మందిని గెలిపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యే ఎప్పుడు గోడ మీద రాజకీయాలు చేయడం మూలంగా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా భ్రష్టు పట్టిందని నిజమైన కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు. ఎమ్మెల్యే శకుని పాత్రలో కాంగ్రెస్ ను కతం చేయడానికి పూనుకున్నాడని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పత్రిక ముఖంగా విమర్శించారు. ఎమ్మెల్యే తిరిగి బీఆర్ఎస్ లోకి చేరడం ఖాయం అనే సంకేతాలు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయన్నారు. జగిత్యాల కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఒక్క ఫిరాయింపు వ్యవహారంతో గందరగోళంలో పడింది. డిసిసి అధ్యక్షునితో పాటు పార్టీ క్యాడర్ ను నయానో భయానో బెదిరించి సీఎం పూర్తిగా దగ్గర ఉన్నాడంటూ పదవులు ఊడిపోతాయంటూ అనేక రకాలుగా భయభ్రాంతులకు గురిచేసి ఎమ్మెల్యే సాధించింది 15 మంది కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు మాత్రమే. అనే ప్రచారం జరుగుతుంది.ఈ వివాదంలో బిజెపి, బీఆర్ఎస్ లు బలపడ్డాయి.. మాజీ మంత్రి జీవన్ రెడ్డి సింగిల్ హ్యాండ్ తో గెలిపించుకునే సత్తా ఉన్నా పార్టీ అధిష్టానం ఫిరాయింపు ఎమ్మెల్యేకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి జగిత్యాల రాయికల్ మున్సిపాలిటీలను చేతులారా పాడు చేసుకున్నారని విమర్శలు ఉన్నాయి ఏది ఏమైనా చావుతప్పి కన్నులొట్టబడినట్టు జీవన్ రెడ్డి వర్గాన్ని కలుపుకొని మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటు చేయనుంది.

# ఆలూమగలు... ఇద్దరూ విజేతలు



ఒకే కుటుంబానికి డబుల్ విక్టరీ.!

రామగుండం కార్పొరేషన్‌లో ప్రజల విలక్షణ తీర్పు

58, 60 డివిజన్లలో సమ్మయ్య, శారదల ఘన విజయం

60వ డివిజను గెలుపులో సోదరుడు అబ్బాస్‌కీ రోల్

**గోదావరిఖని ఫిబ్రవరి 13 (నినాదం):** రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలు వేర్వేరు డివిజన్లలో విజయం సాధించడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.58 వ డివిజన్ నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మేకల సమ్మయ్య యాదవ్ ఘన విజయం సాధించగా, 60వ డివిజన్‌లో అదే పార్టీ తరఫున పోటీ చేసిన ఆయన భార్య మేకల శారద కూడా ప్రజల విశ్వాసాన్ని అందుకుని గెలుపొందారు. ఇద్దరూ తమ తమ డివిజన్లలో విస్తృత ప్రచారం నిర్వహించి, స్థానిక సమస్యల పరిష్కారాన్ని ప్రధాన అజెండాగా తీసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారుల అభివృద్ధి, కాలనీల మౌలిక సదుపాయాల పెంపుపై హామీలు ఇచ్చి ఓటర్ల మద్దతు సాధించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా 60 వ డివిజన్‌లో మేకల శారద విజయానికి సమ్మయ్య తమ్ముడు అబ్బాస్ సమర్థవంతమైన ప్రచారం నిర్వహించడం కీలకంగా మారింది. కుటుంబ సభ్యుల సమన్వయం, కేడర్ కృషి కలిసి ఘన విజయానికి దోహదపడ్డాయని స్థానికులు చెబుతున్నారు.భార్యాభర్తలు ఒకేసారి కార్పొరేషన్‌లో అడుగుపెట్టడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. డబుల్ విక్టరీతో వారి కుటుంబ సభ్యులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. మేకల సమ్మయ్య శారద దంపతులు మాట్లాడుతూ, "రెండు డివిజన్ల అభివృద్ధికి సమన్వయంతో పని చేస్తాం. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా సేవ చేస్తాం" అని తెలిపారు.ఈ డబుల్ విక్టరీతో రామగుండం రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైనట్లు విశ్లేషకులు, అభిప్రాయపడుతున్నారు.

# మాటమీదున్నరు... రాజన్నకే జై కొట్టిన్రు



## 23వ డివిజన్ 'హస్తం'గతం

## బెంద్రం సునీత రాజిరెడ్డి విజయకేతనం

**రామగుండం, ఫిబ్రవరి 13: (నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భేంద్రం సునీత రాజిరెడ్డి ఘనవిజయం సాధించారు. ప్రజల ఆశీర్వాదం, మహిళల మద్దతు, యువత ఉత్సాహంతో ఆమె విజయకేతనం ఎగరవేశారు. పోలింగ్ రోజునుంచే డివిజన్‌లో 'హస్తం' గాలి స్పష్టంగా కనిపించగా, ఫలితాల్లో అదే ప్రతిఫలించింది. ప్రజా సమస్యలే అజెండా... అభివృద్ధే లక్ష్యం ప్రచార దశలోనే భేంద్రం సునీత రాజిరెడ్డి డివిజన్‌లోని తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్‌లైట్లు వంటి ప్రాథమిక సమస్యలపై దృష్టి సారించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఆమె సరళమైన వైఖరి, అందరితో కలిసిపోవడం ఓటర్లను ఆకట్టుకుంది.మహిళల అండ... యువత మద్దతు,ఈ ఎన్నికల్లో మహిళలు పెద్ద ఎత్తున ఆమెకు మద్దతుగా నిలిచారు. ప్రచార సభల్లో మహిళల హాజరు, యువత పాల్గొనడం గమనార్హం. డివిజన్ అభివృద్ధి కోసం సునీత రాజిరెడ్డి ముందుండాలని స్థానికులు స్పష్టంగా అభిప్రాయపడ్డారు.
భావోద్వేగ క్షణాలు... కృతజ్ఞతల వెల్లువ,విజయం ఖరారైన వెంటనే సునీత రాజిరెడ్డి దేవుడికి నమస్కరించి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మొత్తంగా 23వ డివిజన్‌లో బెంద్రం సునీత రాజిరెడ్డి విజయం కాంగ్రెస్ పార్టీకి ఉత్సాహాన్నిచ్చింది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని అభివృద్ధి దిశగా ముందడుగు వేయాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

### ఇది ప్రజల గెలుపు..

ఈ సందర్భంగా సునీతారాజిరెడ్డి మాట్లాడుతూ ఈ గెలుపు తన వ్యక్తిగత విజయం కాదని 23వ డివిజన్ ప్రజలందరి గెలుపని ఆమె భావోద్వేగంతో అన్నారు. తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు.అభివృద్ధి పథంలో 23వ డివిజన్ కార్పొరేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేసి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు.

# సంగారెడ్డి, సదాశివపేటలో కాంగ్రెస్ హవా

## విజయంపై జగ్గారెడ్డి హర్షం



**సంగారెడ్డి,ఫిబ్రవరి13(నినాదం):** సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సంగారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 22 వార్డుల్లో విజయం సాధించింది. అలాగే బీఆరఎస్ 10, బీజేపీ 2 స్థానాల్లో గెలవగా.. ఇతరులు 4 వార్డుల్లో గెలిచారు. దీంతో ఛైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. సదాశివపేటలో మొత్తం 26 వార్డుల్లో కాంగ్రెస్ 16, బీఆరఎస్ 8 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కో స్థానం దక్కించుకున్నారు.ఈ విజయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 'పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. అలాగే 'నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హామీ ఇచ్చారు. కాగా.. ఈ రెండు మున్సిపాలిటీల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం చేసి అభ్యర్థుల విజయానికి కీలక పాత్ర పోషించారు. బీఆరఎస్ నేతలు విస్తృతతంగా ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ పైచేయి సాధించింది.

# ఒక్క ఓటుతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఎజాస్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 13 (నినాదం) :** కల్వకుర్తి మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికల ఫలితాలలో పదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎజాస్ ఒక్క ఓటుతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థికి 259, బీఆర్ ఎస్ అభ్యర్థి తాహిర్ కు 258 ఓట్లు పడ్డాయి.ఒక్క ఓటుతో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారు.

# నాగరాజు గెలిచిండు

## చిదురాలకే జై కొట్టిన 52 వ డివిజను ప్రజలు

## ప్రజాభిమానానికి ముద్ర, అభివృద్ధికి శ్రీకారం



**రామగుండం ఫిబ్రవరి 13 (నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 52 వ డివిజన్‌లో రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న ఏఐఎఫ్‌బి పార్టీ అభ్యర్థి చిదురాల నాగరాజు ఘన విజయం సాధించి విజయకేతనం ఎగరవేశారు.ప్రచార దశ నుంచే డివిజన్ అంతటా పాదయాత్రలు, ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో మమేకమైన నాగరాజు, "ప్రజల సమస్యలే నా అజెండా" అని స్పష్టంగా ప్రకటించారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, స్ట్రీట్ లైటింగ్, యువత ఉపాధి వంటి సమస్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ప్రజలకు వివరించడం ఆయనకు గెలుపు మార్గాన్ని సులభం చేసింది.భారీ మెజారిటీతో గెలుపు ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచే నాగరాజు ఆధిక్యంలో కొనసాగుతూ చివరకు స్పష్టమైన మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి బూత్‌లోనూ అనుకూల వాతావరణం కనిపించడంతో, ఆయన గెలుపు ఖాయం అన్న అంచనాలు నిజమయ్యాయి.ప్రజలకు కృతజ్ఞతలువిజయం అనంతరం నాగరాజు మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి ఆశీర్వదించిన ప్రతి ఓటరికి కృతజ్ఞతలు. 52 వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడం నా మొదటి కర్తవ్యం. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాను" అని తెలిపారు.యువత, మహిళల మద్దతు కీలకం,ఈ ఎన్నికల్లో యువత, మహిళలు, వృద్ధులు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు నాగరాజుకు అండగా నిలిచారు. ముఖ్యంగా యువతలో ఆయనకు ఉన్న ఆదరణ స్పష్టంగా కనిపించింది. మహిళల సమస్యల పరిష్కారంపై ఇచ్చిన హామీలు కూడా గెలుపులో కీలక పాత్ర పోషించాయి. ఈ విజయంతో 52 వ డివిజన్‌లో కొత్త రాజకీయ దిశ ప్రారంభమైంది. ప్రజాభిమానాన్ని నిలబెట్టుకుని, పారదర్శక పాలనతో ముందుకు సాగుతానని నాగరాజు ధీమా వ్యక్తం చేశారు.డివిజన్ అంతటా ఇప్పుడు ఒకే నినాదం వినిపిస్తోంది, "నయా కాబిల్... నాగరాజుతోనే ఓటరు దిల్!"అని

NINADAM CINEMA

# కథాకథనంలో కనిపించని కెమిస్ట్రీ

## ఫర్వా లేదనిపించేలా ఫంకీ మూవీ

విష్వక్‌సేన్ వరుస సినిమాలతో అలరిస్తున్నప్పటికీ విజయం దక్కిన సినిమాలు తక్కువే. 'జాతి రత్నాలు'తో విజయాన్ని అందుకున్న దర్శకుడు కేవీ అనుదీప్ కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రమే 'ఫంకీ'. ఓ కొత్త దర్శకుడు. మంచి ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బ్జడెట్ కాస్త రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో మంచి నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహర్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయిస్తానని చెప్పి, రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా?అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగిందన్నదే చిత్రకథ. కథ కంటే ఇందులో నవ్వులే కీలకమని నిర్మాత నాగవంశీ ముందే ప్రేక్షకుల్ని సిద్ధం చేశారు. ఆయన చెప్పినట్టే అనుదీప్ మార్క్ పాత్రలు, సంభాషణలు ఈ సినిమాకి కీలకం. అయితే సినిమాకి కథ కూడా అవసరమే అనే విషయాన్ని 'ఫంకీ' అడుగడుగునా గుర్తు చేస్తుంది. సరైన కథంటూ లేకపోతే మిగతా హంగులు ఎన్ని ఉన్నా అవేవీ పెద్దగా ప్రభావం చూపించవని ఈ సినిమా మరోమారు నిరూపిస్తుంది. 'జాతిరత్నాలు'తో తెలుగు ప్రేక్షకులకు ఓ కొత్త రకమైన హాస్యాన్ని పరిచయం చేశారు అనుదీప్. అమాయకత్వం నిండిన పాత్రలు చేసే అల్లరి, ఆ పాత్రలు మాట్లాడుకునే విధానం నుంచి పండిన హాస్యం ప్రేక్షకులకు గమ్మత్తుగా అనిపించింది. అప్పట్నుంచి అనుదీప్ ప్రతి సినిమానీ అదే పంథాలో తెరకెక్కిస్తున్నారు. 'ఫంకీ'లో కొన్ని సంభాషణలు మినహా మిగతావేవీ సరైన ప్రభావం చూపించవు. కథ కూడా సినిమా రంగంతో ముడిపడింది కావడంతో, సంభాషణలు సినీ పరిశ్రమ వాతావరణం గురించి అవగాహన ఉన్నవాళ్లకు అర్థమవుతాయే తప్ప సామాన్య ప్రేక్షకులకు పెద్దగా కిక్ ఇవ్వవు. అతిథి పాత్రలు ఇందులో చాలానే ఉన్నాయి. అయితే, ఒకట్రెండు మినహా మిగిలివన్నీ కూడా బలవంతంగానే అనిపిస్తాయి తప్ప, పెద్దగా కథకు అవసరం అన్నట్టుగా అనిపించవు. సినిమాల్లో భావోద్వేగాలు ప్రధానం. అలాంటి సినిమాని తెరకెక్కించే దర్శకుడిని భావోద్వేగాలు, బంధుత్వాల గురించి అసలేమీ తెలియనివాడిలా చూపించడం కూడా అంతగా కుదరలేదు. కథానాయిక పాత్ర సినిమాలో కీలకం. చాలా సన్నివేశాల్లో ఆమె కనిపిస్తూ, అందంతో కట్టిపడేస్తుంది. కానీ ఆ పాత్ర మాత్రం కథపై పెద్దగా ప్రభావమే చూపించదు. నరేశ్, సంపత్‌రాజ్... ఇలా మరికొన్ని పాత్రలు మినహా మిగిలిన వారికి పెద్దగా ప్రాధాన్యం లేదు. అనుదీప్ బలం ఆయన మార్క్ సంభాషణలే. ఇందులోనూ అవే పనిచేశాయి. పతాక సన్నివేశాల్లో నాయకానాయికలు ఒకరికొకరు ప్రేమని వ్యక్తం చేసుకోవడం, కథానాయకుడికీ, తల్లికీ మధ్య తీర్చిదిద్దిన భావోద్వేగాలు సినిమాకి కీలకం. విష్వక్‌సేన్ తన పాత్రని బాగా అర్థం చేసుకుని అందులో ఒదిగిపోయే ప్రయత్నం చేశారు. భీమ్స్ స్వరపరిచిన పాటలు బాగున్నాయి. చిత్రీకరణ కూడా మెప్పిస్తుంది. విజువల్స్ నాణ్యంగా ఉన్నాయి. అనుదీప్ ఇదివరకు తీసిన 'జాతిరత్నాలు' ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది.




ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787